

PRGI: APTEL/25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 329 గుంటూరు శుక్రవారం 14- 08 - 2026 పేజిలు : 4 వెల. 2/-







## నరాల గాయాలకు ఆధునిక వైద్యంతో శాశ్వత పరిష్కారం.

**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట–.**బైక్ ప్రమాదాలు, ప్రసవ సమయంలో సంభవించే సంక్లిష్టతల వల్ల చేతి నరాలు దెబ్బతిని అవయవ వైకల్యం బారిన పడుతున్న బాధితులకు ఆధునిక వైద్య విధానాలు కొండంత ఆశాకిరణంగా మారాయని హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ఆర్.వి.వెంకట కోటేశ్వరరావు పేర్కొన్నారు. నరసరావుపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బ్రేకియల్ ప్లెక్సస్ నాడీ వ్యవస్థ గాయాలు, వాటి నివారణ మరియు అందుబాటులో ఉన్న అత్యాధునిక చికిత్సలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. మెడ భాగంలోని వెన్నుపాము నుండి రెండు చేతులకు కలిపి ఐదు ఐదు చొప్పున ప్రధాన నరాలు సరఫరా అవుతాయని, ఈ నరాల వ్యవస్థ ఆధారంగానే చేతి కదలికలు, స్పర్శ, బలం మరియు మెదడు నియంత్రణ సాధ్యమవుతాయని ఆయన వివరించారు. ప్రమాదాలు లేదా ఒత్తిడి కారణంగా ఈ నరాలు తెగిపోవడం లేదా దెబ్బతినడాన్నే 'బ్రేకియల్ ప్లెక్సస్ ఇంజ్యూరీ' అని పిలుస్తారన్నారు. ఇవి ముఖ్యంగా ప్రసవం కష్టమైన సందర్భాల్లో పుట్టిన నవజాత శిశువుల్లోనూ, అలాగే 20 నుండి 25 సంవత్సరాల వయస్సు ఉన్న యువకుల్లో బైక్ యాక్సిడెంట్లు, ట్యూమర్లు లేదా ఇతర బలమైన గాయాల వల్ల ఎక్కువగా కనిపిస్తుంటాయని వెల్లడించారు. గాయం జరిగిన లేదా పుట్టిన 3 నుండి 6 నెలల లోపు సరైన వైద్యుడిని సంప్రదిస్తే నరాల రిపేర్ ద్వారా బాధితులను పూర్తిగా సాధారణ స్థితికి తీసుకురావచ్చని డాక్టర్ తెలిపారు. ఒకవేళ గాయం జరిగి 15 ఏళ్లు దాటినా కూడా నిరాశ చెందాల్సిన అవసరం లేదని, అటువంటి




వారికి కండరాల మార్పిడి ద్వారా చేయి ముడుచుకోవడం, భుజం పైకి లేపడం వంటి నిత్య జీవితానికి అవసరమైన ముఖ్యమైన విధులను తిరిగి పొందేలా చేయవచ్చని వివరించారు. ఈ తరహా సంక్లిష్ట చికిత్సల కోసం తమిళనాడులోని కోయంబత్తూర్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్‌లోనే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఆర్థిక స్తోమత లేని పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం పొంది ఉచితంగా చికిత్స చేయించుకునే వెసులుబాటు ఉందని డాక్టర్ వెంకట కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ చంద్రశేఖరు, అసిస్టెంట్ మేనేజర్ వలి పాల్గొనారు..

## దుర్గి హత్య కేసులో నిందితుడు అరెస్ట్



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ఓబులేసు నిపల్లెలో జరిగిన హత్య కేసులో నిందితుడిని గురువారం దుర్గి పోలీసులు అరెస్టు చేశారు.కొమ్ము ఇమ్మానుయేలు అనే వ్యక్తిని బుధవారం హత్యకు గురయ్యాడు. మృతుడు తండ్రి యేసయ్య ఫిర్యాదు మేరకు దుర్గి పోలీసులు కేసు నమోదు చేశారు. హత్య కేసు దర్యాప్తులో కొమ్ము కుమార్ బాబు గొడ్డలితో దాడి చేసి హత్య చేశాడని కారంపూడి సిఐ ఆవుల భాస్కర్ తెలిపారు. నిందితుడు కొమ్ము కుమార్ బాబును ఏసిజేఏ కోర్టులో హాజరు పరచగా నిందితుడికి రిమాండ్ విధించారు.

## పాడైన చేతిపంపు గల్ల శివ ఆధ్వర్యంలో మరమ్మత్తులు





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు గ్రామంలోని బుచ్చయ్యపాలెం వెళ్లే రోడ్డు మార్గంలో పంచాయతీ చేతి పంపు గత నాలుగు నెలల నుండి మరమ్మత్తులకు గురైనది . విషయం తెలుసుకున్న తెలుగు యువత నాయకులు గళ్ళ శివ నాగరాజు వెంటనే స్పందించి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య సహకారంతో పంచాయతీ చొరవతో సొంత ఖర్చులతో గురువారం మరమ్మత్తులు చేపట్టారు. పరిసరాల ప్రజలు ఎమ్మెల్యేకు, బ్రహ్మయ్యకు, గల్లా శివకు కృతజ్ఞతలు తెలిపారు.

## నల్లూరి సరస్వతి మృతికి జంపాల సీతారామయ్య నివాళి



**ఆగష్టు 13, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇబ్రహీంపట్నం మండలంలోని దాములూరు గ్రామానికి చెందిన నల్లూరి చిన్న అప్పారావు గారి సతీమణి నల్లూరి సరస్వతి గురువారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నూబోయన చిట్టిబాబు గురువారం వారి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా నల్లూరి సరస్వతి భౌతికకాయాన్ని సందర్శించి పూలవ వేసి నివాళులర్పించారు.

## వత్సవాయిలో నేడు ప్రత్యేక గ్రీవెన్స్



**ఆగష్టు 13, (క్రైమ్ కౌంటర్ న్యూస్):**విజయవాడ: 'ఒక నెల--ఒక గ్రామం--నాలుగు సందర్శనలు' కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ను శుక్రవారం నిర్వహించనున్నారు. వత్సవాయి శ్రీ వాసవి కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది.జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని ప్రజల నుంచి జిల్లాస్థాయి అధికారులు అర్జీలు స్వీకరించనున్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.

## డోర్ టు డోర్ టిడిపి పాల్గొన్న ఎమ్మెల్యే తెనాలి



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల పూర్తయిన సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "డోర్ టు డోర్ -- ఇంటింటికీ" కార్యక్రమాన్ని తాడికొండ గ్రామంలో శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల లబ్ధి వారికి అందుతున్నదా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని, నిధులను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. బంగారు గనిలాంటి సింగరేణిని చీకట్లోకి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసి కేంద్రం పూర్తి స్థాయిలో జోక్యం చేసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి వాటి పరిష్కారానికి ప్రభుత్వం తరఫున కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

## కన్నా పుట్టినరోజు వేడుకలలో ఎమ్మెల్యే ప్రవీణ్



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** గుంటూరులో జరిగిన మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు మరియు 50 ఏళ్ల రాజకీయ స్వర్ణోత్సవ సంబరాలు కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో స్పీకర్ , డిప్యూటీ స్పీకర్ , రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలసి జాతీయ జెండా అవగాహన ర్యాలీలో పాల్గొన్న గిద్దలూరు సీఐ సురేష్



**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా.....**భారత స్వాతంత్ర వేడుకలను పురస్కరించుకుని గిద్దలూరు అర్బన్ సీఐ కె. సురేష్ విద్యార్థులతో కలసి జాతీయ జెండా అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు సర్కిల్ సీఐ కె. సురేష్ మాట్లాడుతూ.. నేటి యువత, విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని, ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ ర్యాలీకి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించగా పోలీసు సిబ్బంది, అరుణోదయ పాఠశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కన్నాకు బర్తడే శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రవీణ్






**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ జన్మదినోత్సవం మరియు 50 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని పురస్కరించుకున్న సందర్భంగా గురువారం కన్నాకు హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో కన్న కుమారులు నాగరాజు, ఫనింద్ర, అచ్చంపేట కోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సింగరేణి నిధులను దుర్వినియోగంఅన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు. మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంధం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే తెనాలి



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం** : ప్రజారాజధాని అమరావతికి రాజధాని రవాణా వ్యవస్థకు కీలకమైన ఈ-3 సీడ్ యాక్సెస్ రోడ్ ను, స్టీల్ బ్రిడ్జిలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, మంత్రులు, సిఆర్డిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ పశ్చిమలో భూసార పరీక్షా భవనం



**ఆగష్టు 13, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని భవానీపురంలో జిల్లా స్థాయి భూసార పరీక్షా ప్రయోగశాల భవన నిర్మాణానికి చర్యలు చేపడుతున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి అధికారులను ఆదేశించారు.

రూ.కోటితో నిర్మాణం

తాడిగడపలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకన్న, ఏఈ శివరామకృష్ణ, కాంట్రాక్టర్ మండవ భార్గవ్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి నిర్మాణానికి సంబంధించిన అంచనా వ్యయం, అనుమతుల వివరాలను వివరించారు. సుమారు రూ.కోటి వ్యయంతో 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రయోగశాల భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు.

రైతులకు శాస్త్రీయ సూచనలు

ప్రయోగశాల అందుబాటులోకి వస్తే ఎన్టీఆర్ జిల్లా రైతులకు భూసార పరీక్షలు, భూమిలోని పోషక విలువల విశ్లేషణతో పాటు పంటలకు అవసరమైన పోషకాలపై శాస్త్రీయ సూచనలు అందించేందుకు వీలవుతుందని అధికారులు తెలిపారు.

పనులు వేగంగా పూర్తి చేయాలి

నిర్మాణంలో సాంకేతిక నిబంధనలు, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సుజనా చౌదరి సూచించారు. భవన నిర్మాణాన్ని పటిష్టంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## సంపూర్ణ సూర్యగ్రహణంతో స్పెయిన్‌లో రాత్రిని తలపించిన వాతావరణం



**ఆగష్టు 13, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆకాశంలో చోటుచేసుకున్న అరుదైన దృశ్యం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. యూరప్ ప్రధాన భూభాగంలో దశాబ్దాల తర్వాత ఏర్పడిన సంపూర్ణ సూర్యగ్రహణం కారణంగా స్పెయిన్‌లో పగటిపూటే రాత్రిని తలపించేలా చిమ్మచీకట్లు అలముకున్నాయి. మరోవైపు ఇంగ్లండ్ హండ్రెడ్ లీగ్ మ్యాచ్ జరుగుతున్న సమయంలోనూ ఒక్కసారిగా చేసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు.చీకటి కమ్ముకోవడంతో స్టేడియంలోని ప్రేక్షకులు అద్భుత అనుభూతికి లోనయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

## డయాలసిస్ బాధితురాలికి బొండా ఉమా ఆర్థిక భరోసా



**ఆగష్టు 13, (క్రైమ్ కౌంటర్ న్యూస్):**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 24వ డివిజన్ గిరిపురానికి చెందిన నవకోటి సారమ్మ డయాలసిస్ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు దృష్టికి వచ్చింది. దీంతో వెంటనే స్పందించిన ఆయన్సూ-4 పథకం ద్వారా ఆమె చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని బొండా ఉమా తెలిపారు. వైద్య అవసరాలతో ఇబ్బందులు పడుతున్న ప్రతి కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్




**ఆగష్టు 13, (క్రైమ్ కౌంటర్ న్యూస్):**హైదరాబాద్: సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇటీవల ఆయన కుడి భుజానికి శస్త్రచికిత్స నిర్వహించగా, ఆపరేషన్ విజయవంతంగా పూర్తయినట్లు కిమ్స్ వైద్యులు తెలిపారు. ఈ మేరకు ఆస్పత్రి యాజమాన్యం హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ప్రస్తుతం తారక్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకోనున్నట్లు పేర్కొంది.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత.



**ఆగష్టు 13, (క్రైమ్ కౌంటర్ న్యూస్):**గన్నవరం విద్యుత్ సెక్షన్ పరిధిలో లైన్ నిర్వహణ పనులు, నూతన విద్యుత్ లైన్ ఏర్పాట్ల పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఏపీ సీపీడీసీఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ డి.విశ్వేశ్వర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కేసరపల్లి మొత్తం, ఎస్ఎల్ విల్లాస్, జక్కుల నక్కలం హౌసింగ్ కాలనీ, కేసరపల్లి హౌసింగ్ కాలనీ, ఉప్పులూరు రోడ్డు, అప్పారావుపేట, బుద్ధవరం, అజ్జంపూడి, బూతుమిల్లిపాడు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. ఈ విషయాన్ని గృహ, వ్యవసాయ, వ్యాపార, పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని అధికారులు కోరారు. వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు గమనిక: వ్యవసాయ విద్యుత్ సరఫరా ఉదయం 5 నుంచి 9 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అధికారులు తెలిపారు.

## మొబైల్ వ్యసనం.. షకీలా తీవ్ర అనారోగ్యం

**ఆగష్టు 13, (క్రైమ్ కౌంటర్ న్యూస్):** హైదరాబాద్: మొబైల్ ఫోన్‌ను అతిగా వినియోగించడం ఎంతటి ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందో సినీనటి షకీలా తన అనుభవాన్ని వెల్లడించారు. రోజంతా మొబైల్ వాడటం, మంచంపై తప్పుడు భంగిమలో పడుకుని గంటల తరబడి గేమ్స్ ఆడటం, రీల్స్ చూడటం వల్ల తీవ్రంగా మెడ నరాల సమస్యకు గురయ్యానని తెలిపారు. పరిస్థితి విషమించడంతో అత్యవసరంగా మెడకు శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చిందని, చికిత్స కోసం దాదాపు రూ.3 లక్షలు ఖర్చయినట్లు చెప్పారు. ప్రస్తుతం మంచం దిగడం, స్వయంగా భోజనం చేయడం వంటి సాధారణ పనులకు కూడా ఇతరుల సహాయం అవసరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్క్రీన్ టైమ్‌ను తగ్గించుకోండి.. ఫోన్ కోసం ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దు అని షకీలా హెచ్చరించారు.

# ఆక్రమణలకు అడ్డుకట్ట.. కరకట్ట భూములకు రక్షణ!

### అధికారులు తక్షణమే స్పందించాలి
### భవిష్యత్తులో ఎవరూ ప్రభుత్వ భూముల జోలికి రాకుండా చర్యలు తీసుకోవాలి



**చీరాల, ఆగస్టు 13 (క్రైమ్ కౌంటర్):** చీరాల మండలం ఈపురుపాలెం గ్రామ పరిధిలోని కరకట్ట భూములు ఆక్రమణలకు గురవుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వానికి చెందిన కరకట్ట భూములను పరిరక్షించేందుకు సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం.. శివయ్య అనే వ్యక్తి కరకట్ట భూమిపై హక్కు ఉన్నట్లుగా వ్యవహరిస్తూ, ప్రశ్నించిన వారితో దౌర్జన్యంగా మాట్లాడుతున్నారని చెబుతున్నారు. “ఇది మాది.. మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. నేను చూసుకుంటాను” అనే ధోరణిలో సమాధానం ఇస్తున్నారని, భూమి విషయంలో ప్రశ్నించిన మహిళలను సైతం అసభ్యకరమైన పదజాలంతో దూషిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అంతేకాకుండా తనకు సంబంధించిన వ్యక్తులను కూడా కరకట్ట భూమిలో కొంత భాగం ఏర్పాటు చేసుకుని ఇళ్లు నిర్మించుకోవాలని ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాన్ని ఇప్పుడే అడ్డుకోకపోతే ఒక్కరి ఆక్రమణకు మరికొందరు తోడై కరకట్ట భూములు పూర్తిగా ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కరకట్ట భూములకు హద్దులు.. ఆక్రమణదారులకు హెచ్చరికలు**

అధికారులు కేవలం ఆక్రమణలను తొలగించడంతో సరిపెట్టకుండా కరకట్ట భూములను పూర్తిగా సర్వే చేసి హద్దులను నిర్ధారించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూమిగా స్పష్టంగా గుర్తించేలా బోర్డులు ఏర్పాటు చేసి, అనుమతి లేకుండా ఎవరైనా భూమిని ఆక్రమించినా, నిర్మాణాలు చేపట్టినా చట్టపరమైన చర్యలు తప్పవనే హెచ్చరికలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆర్‌డీఓ, ఎంఆర్ఓ, గ్రామపంచాయతీ, రెవెన్యూ శాఖకు చెందిన సంబంధిత అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి ఆక్రమణలపై విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. ఆక్రమణలు నిజమని తేలితే వెంటనే తొలగించి, ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి. కాదని ఎవరూ సొంత భూమిగా మార్చుకునే పరిస్థితి రాకుండా అధికారులు ఇప్పుడే కఠిన చర్యలు తీసుకోవాలి. కరకట్ట భూములపై భవిష్యత్తులో ఒక్క ఆక్రమణకు కూడా అవకాశం లేకుండా శాశ్వత రక్షణ చర్యలు చేపట్టి, ఇకపై ఎవరూ ఆ భూముల జోలికి రాకుండా చర్యలు తీసుకోవాలని ఈపురుపాలెం గ్రామస్థులు కోరుతున్నారు.

# డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి

### జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీపై ఆరోపణలపై విచారణ జరపాలి



**చీరాల, ఆగస్టు 13 (క్రైమ్ కౌంటర్):** చీరాల మున్సిపాలిటీ పరిధిలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను తక్షణమే మెరుగుపరిచి, దోమల బెడద నుంచి ప్రజలకు విముక్తి కల్పించాలని దళిత బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ జిలాని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడంతో వ్యర్థ పదార్థాలు పేరుకుపోతున్నాయని, ఫలితంగా దోమల బెడద తీవ్రంగా మారిందని జిలాని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీలను వెంటనే శుభ్రం చేయడంతో పాటు దోమల నివారణకు అన్ని ప్రాంతాల్లో పిచికారీ మందు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా చీరాల మున్సిపాలిటీలో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఆరోపణలపై సమగ్రంగా పరిశీలించి, ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిలాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతన్న సేవ అమలుపై ఆగ్రహం

### అనర్హులకు లబ్ధి చేకూర్చారని ఆరోపణ.. అర్హులైన చేనేత కార్మికులకు రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్



**చీరాల, ఆగస్టు 13 (క్రైమ్ కౌంటర్):** కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ‘నేతన్న సేవ’ పథకం అమలు తీరుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, చేనేత నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం అమలులో అక్రమాలు జరుగుతున్నాయని, అసలైన చేనేత కార్మికులకు అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ చీరాలలోని బాపట్ల జిల్లా చేనేత శాఖ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు.

చీరాల వైసీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. చేనేత వృత్తితో సంబంధం లేని అనర్హులకు ముడుపులు తీసుకుని ‘నేతన్న సేవ’ కింద రూ.25 వేల ప్రయోజనం కల్పించారని ఆరోపించారు. రేయింబవళ్లు చేనేత వృత్తిపై ఆధారపడి జీవించే నిజమైన కార్మికులు తమ హక్కుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

గత ప్రభుత్వ హయాంలో ‘నేతన్న నేస్తం’ పథకం ద్వారా జియో ట్యాగింగ్‌తో అర్హులను గుర్తించి సుమారు 84 వేల మంది చేనేత కార్మికులకు ఏటా రూ.24 వేల ఆర్థిక సాయం అందించారని గుర్తుచేశారు. అప్పటి పారదర్శక జాబితాను పక్కనపెట్టి కొత్తగా అనర్హులకు లబ్ధి చేకూర్చడం వెనుక ఉన్న కారణాలను అధికారులు, ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు.

పథకం అమలులో అక్రమాలకు పాల్పడి అనర్హులకు ప్రయోజనం కల్పించిన అధికారులపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను పరిష్కరించకపోతే న్యాయస్థానాలను ఆశ్రయించి సంబంధిత అధికారులపై ప్రైవేట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి ఈ వారంలోనే ‘నేతన్న సేవ’ కింద రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, పట్టణ పార్టీ అధ్యక్షుడు యాతం మేరి బాబు, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షుడు సాదు రాఘవ, బొడ్డు సుబ్బారావు, బత్తుల అనిల్, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకర్, కంప అరుణ్, కర్ణ లక్షరావు, మాజీ ఉపసర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, బీరక కేదారేశ్వరరావుతో పాటు పలువురు చేనేత నాయకులు పాల్గొన్నారు.

# డి.ఎస్.పి కృష్ణ చైతన్యను కలిసిన సరిపూడి బ్రదర్స్



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** సత్తెనపల్లి డివిజనల్ డిఎస్పి ఎం.వి కృష్ణ చైతన్యను గురువారం పెదకూరపాడు మండల బిజెపి అధ్యక్షులు సరిపూడి రామారావు మరియు తాడికొండ నియోజక వర్గ తుళ్లూరు మండల బిజెపి ఉపాధ్యక్షులు సరిపూడి సాంబశివరావు బ్రదర్స్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన యంగ్ అండ్ డైనమిక్ డిఎస్పికి శుభాకాంక్షలు తెలియజేశారు. డీఎస్పీ ని కలవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# చీరాలలో ఘనంగా తిరంగా ర్యాలీ

### హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భారీగా పాల్గొన్న బీజేపీ శ్రేణులు, విద్యార్థులు




**చీరాల, ఆగస్టు 13 (క్రైమ్ కౌంటర్):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా చీరాలలో గురువారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. శ్రీ మేధావి, చైతన్య భారతి కళాశాలల విద్యార్థులతో కలిసి శ్రీ మేధావి కళాశాల వద్ద ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా కొనసాగింది. సుమారు 300 అడుగుల భారీ మువ్వన్నెల జాతీయ జెండా ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాపట్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు మువ్వల వెంకటరమణరావు, జిల్లా బీజేపీ ఇన్‌చార్జి గాజుల వెంకయ్యనాయుడు, తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ మామిడాల రమేష్ సూచనల మేరకు బాపట్ల యువజన మోర్చా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నాయకులు, యువమోర్చా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, దేశభక్తులు, జాతీయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలతో చీరాల పట్టణ వీధులు మార్మోగాయి. మువ్వన్నెల జెండాలతో పట్టణంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ జాతీయ జెండా ప్రతి భారతీయుడి గర్వానికి, స్వాభిమానానికి ప్రతీక అని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, జాతీయ స్ఫూర్తిని ప్రజల్లో మరింతగా పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

ర్యాలీని విజయవంతం చేసిన శ్రీ మేధావి కళాశాల, చైతన్య భారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువమోర్చా సభ్యులు, అభిమానులు, దేశభక్తులకు హర్ ఘర్ తిరంగా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# గృహ సముదాయాలను పరిశీలించిన చంద్రబాబు పాల్గొన్న తెనాలి





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** రాజధాని అమరావతిలోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల కోసం నిర్మించిన గృహ సముదాయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించారు. సీఎంతో పాటు మంత్రులు నారాయణ , నాదెండ్ల మనోహర్ , ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, అధికారులు ఉన్నారు.

# మత్స్యకార సాధికారితే కూటమి ప్రభుత్వ ధ్యేయం. -యువ నాయకులు గౌతమ్ జూలకంటి



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.** పల్నాడు జిల్లా,దుర్గి మండల పరిధిలోని బుగ్గవాగు రిజర్వాయర్ వద్ద గురువారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన హర్ ఘర్ తిరంగ్ ర్యాలీలో ముఖ్య అతిథులుగా టిడిపి యువ నాయకులు గౌతమ్ జూలకంటి పాల్గొన్నారు.స్థానిక మత్స్యకారులతో కలిసి జాతీయ జెండాను చేతబూని తీరంలో పడవల్లో తిరంగ్ ర్యాలీ చేపట్టారు.విజన్ – 2047 లో భాగంగా వికసిత భారత్,స్వర్ణాంధ్ర లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా గౌతమ్ కోరారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి ప్రసాద్,ఎంపీడీఓ ప్రసాదరావు,పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ,ఎంపీపీ యోచురి సాయి శంకర్,గోగుల వెంకట్రామిరెడ్డి యాగంటి నరేష్,కందుల విజయ్,మాచర్ల మాధార్, ఏసోబు,మహేష్,మందా రాంబాబు,ముత్తినేని పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ యుగానికి అనుగుణంగా విద్యార్థులు సిద్ధం కావాలి

## సీఎంఆర్సీఈటీలో ఘనంగా ప్రథమ సంవత్సరం ఓరియంటేషన్






**ఆగష్టు 13, క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వేగవంతమైన అభివృద్ధికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మల్లారెడ్డి సూచించారు. సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లో ప్రథమ సంవత్సరం బీటెక్ విద్యార్థుల కోసం గురువారం నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

కళాశాలలో అడుగుపెడుతున్న విద్యార్థులకు విద్యా విధానం, క్యాంపస్ వాతావరణం, క్రమశిక్షణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, వివిధ విద్యా మరియు సహపాఠ్య అవకాశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.

ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థులు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను నిరంతరం నేర్చుకోవాలని సూచించారు. పరిశ్రమ అవసరాలను అర్థం చేసుకుని, సాంకేతిక నైపుణ్యాలతో పాటు సమస్య పరిష్కార సామర్థ్యం, సృజనాత్మక ఆలోచన, కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.

గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, సమయపాలన, క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కావడం, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కళాశాలలో అందుబాటులో ఉన్న ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్లబ్బులు, శిక్షణా కార్యక్రమాలు, ఇతర అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీమ్‌వర్క్, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం భవిష్యత్తు కెరీర్‌కు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కళాశాల నియమ నిబంధనలు, విద్యార్థుల బాధ్యతలను వివరించారు. క్రమశిక్షణతో కూడిన ప్రవర్తన, బాధ్యతాయుతమైన వైఖరి, మంచి హాజరు శాతం విద్యార్థుల విద్యా ప్రగతిలో కీలకమని అన్నారు. కళాశాల మార్గదర్శకాలను పాటిస్తూ, సానుకూలమైన విద్యా వాతావరణాన్ని నిర్మించడంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని సూచించారు.

ప్రథమ సంవత్సరం హెచ్‌ఓడీ చంద్రశేఖర్ పరీక్షల విధానం, డ్రెస్ కోడ్, అకడమిక్ క్రెడిట్స్, విద్యా ప్రమాణాలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను విద్యార్థులకు వివరించారు. మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులు తమ అకడమిక్ ప్రగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పరీక్షల విధానం మరియు క్రెడిట్ సిస్టమ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిర్ణయించిన డ్రెస్ కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

సాంకేతికతతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం

సీఎంఆర్సీఈటీలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను కూడా ఈ సందర్భంగా విద్యార్థులకు పరిచయం చేశారు. ఎన్ఎస్ఎస్ , ఎన్‌సీసీ వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, టీమ్‌వర్క్, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత వంటి గుణాలను పెంపొందించుకోవచ్చని తెలిపారు.

అదేవిధంగా సాంకేతిక, సాంస్కృతిక, క్రీడా, క్లబ్ కార్యకలాపాలు, ఇతర సహపాఠ్య కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని నిర్వాహకులు సూచించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు కళాశాల అందిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఓరియంటేషన్

ఈ ఓరియంటేషన్ కార్యక్రమం ద్వారా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సీఎంఆర్సీఈటీలోని విద్యా విధానం, కళాశాల నియమ నిబంధనలు, అకడమిక్ బాధ్యతలు, క్యాంపస్‌లో అందుబాటులో ఉన్న అవకాశాలపై సమగ్ర అవగాహన ఏర్పడింది. ముఖ్య అతిథులు, ప్రిన్సిపాల్, హెచ్‌ఓడీ మరియు అధ్యాపకులు అందించిన మార్గదర్శకాలు విద్యార్థులకు తమ ఇంజినీరింగ్ విద్యా ప్రయాణాన్ని ఆత్మవిశ్వాసంతో ప్రారంభించేందుకు ప్రేరణగా నిలిచాయి.

ఏఐ ఆధారిత భవిష్యత్తు ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయడంతో పాటు, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం ఈ ఓరియంటేషన్ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది.లి

# పసుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఆగష్టు 13, క్రైమ్ కౌంటర్ న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డిలతో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పసుల ప్రభాకర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పసుల ప్రభాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి చెరువులు నింపాలి

## తక్కువ వర్షపాతంతో రైతాంగానికి నష్టం జరిగే ప్రమాదం.. ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి

**ఆగష్టు 13, క్రైమ్ కౌంటర్ న్యూస్)::** సీతారామ ప్రాజెక్టు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి గోదావరి జలాలతో తిరుమలాయపాలెం మండలంలోని అన్ని చెరువులు, కుంటలను నింపాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండటంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతోందని తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో సాగునీటిపై ఆధారపడిన రైతులు పంటల పరిస్థితిపై ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టకపోతే పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మండలంలోని చెరువులు, కుంటలకు మళ్లించి నింపాలని కోరారు. చెరువులు నిండితే భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగునీటి భరోసా కలుగుతుందని అన్నారు.యూరియా యాప్ విధానాన్ని ఎత్తివేయాలి రైతులకు యూరియా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రమేష్ తెలిపారు. యూరియా యాప్ విధానాన్ని తక్షణమే ఎత్తివేసి రైతులకు అవసరమైనంత ఎరువులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాలని డిమాండ్ చేశారు.



యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడే పరిస్థితిని ప్రభుత్వం నివారించాలన్నారు.రైతాంగ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టి పంటలను కాపాడేందుకు అవసరమైన సాగునీరు, ఎరువులు అందించాలని కోరారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) మండల అధ్యక్షుడు గొర్రెపాటి వీరస్వామి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు ఎస్కే షబ్బీర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు పక్కా భవనాలు



**ఆగష్టు 13, క్రైమ్ కౌంటర్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని నంగునూరు ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు అన్ని విధాలా అండగా నిలుస్తూ వారి కార్యకలాపాలకు అనువైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నంగునూరు మండలం నాగరాజుపల్లి గ్రామంలో మహిళా భవన నిర్మాణానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు సమావేశాలు నిర్వహించు కోవడానికి, పొదుపు సంఘాల కార్యకలాపాలు కొనసాగించడానికి, ప్రభుత్వ పథకాలు, శిక్షణ కార్యక్రమాలపై అవగాహన కల్పించడానికి మహిళా భవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. మహిళల సంక్షేమం, సాధికారతకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

గ్రామీణ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా పొదుపు, రుణాలు, చిన్నతరహా వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. ప్రత్యేక భవనాలు అందుబాటులోకి రావడంతో సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలను మరింత సౌకర్యవంతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందన్నారు. "డ్వాక్రా మహిళలకు పక్కా భవనాలు కల్పించడం మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. మహిళల సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని యాదగిరి అన్నారు. నాగరాజుపల్లి గ్రామంలో మహిళా భవన నిర్మాణానికి భూమిపూజ జరగడంతో డ్వాక్రా మహిళలు హర్షం వ్యక్తం చేశారు. తమ సంఘాల కార్యకలాపాలకు ప్రత్యేక భవనం అందుబాటులోకి రానుండటం సంతోషంగా ఉందన్నారు. ఈకోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముక్కెర లింగం, ఏఈ నరేష్, కార్యదర్శి దేవేందర్, మాజీ సర్పంచ్‌లు చేర్యాల బాలయ్య, ముక్కెర వెంకటేశం, బండి రవళి, పాకాల భవాని, దూబ్బుడు దేవేంద్ర, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసి కేంద్రం పూర్తి స్థాయిలో జోక్యం చేసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. కోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు.అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు.మోతెకాని కనకయ్య, తిరుపతి, పాకాల భాస్కర్, రాజు, యాదగిరి, మహిళా సంఘాల సభ్యులు, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకోరుల నుంచి సిద్దిపేట చెరువులను రక్షించాలి

**ఆగష్టు 13, క్రైమ్ కౌంటర్ న్యూస్):** సిద్దిపేట పట్టణంలోని చెరువులు, కుంటలు కబ్జాలకు గురికాకుండా పరిరక్షించాలని కోరుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను నంగునూరు, చిన్నకోడూరు ఏఎంసీ చైర్మన్లు దేవులపల్లి యాదగిరి, మీసం మహేందర్ యాదవ్ లు గురువారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లలో సిద్దిపేట పట్టణంలోని పలు చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపించారు. చెరువులను కబ్జాదారుల నుంచి రక్షించి భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్‌ను నియమించడం కూడా సానుకూల పరిణామమని పేర్కొన్నారు. సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు, కోమటి చెరువు పెద్దకాలువ, కప్పలకుంట, ఎర్రకుంట, మచ్చవాణికుంట, చింతల చెరువు, నర్సాపూర్ చెరువులు ఆక్రమణలకు గురయ్యాయని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి హరీశ్‌రావు అండదండలతో ఆయన అనుచరులు చెరువులను యథేచ్ఛగా ఆక్రమించి కోట్లాది రూపాయలు ఆర్జించారని ఆరోపించారు. మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లోనూ చెరువులను పూడ్చి, ఆక్రమించి విక్రయించిన ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఇప్పటికే ఆక్రమణలకు గురైన చెరువులను గుర్తించి పరిరక్షించడంతో పాటు భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణలకు గురికాకుండా శాశ్వత చర్యలు

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Sub Editor. Gunturu Ramesh, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2".Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI: APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 243 ప్రకాశం, శుక్రవారం 14- 08 - 2026 పేజిలు : 4 వెల. 2







## విద్యార్థులతో కలసి జాతీయ జెండా అవగాహన ర్యాలీలో పాల్గొన్న గిద్దలూరు సీఐ సురేష్



**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా.....**భారత స్వాతంత్ర వేడుకలను పురస్కరించుకుని గిద్దలూరు అర్బన్ సీఐ కె. సురేష్ విద్యార్థులతో కలసి జాతీయ జెండా అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు సర్కిల్ సీఐ కె. సురేష్ మాట్లాడుతూ.. నేటి యువత, విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని, ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ ర్యాలీకి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించగా పోలీసు సిబ్బంది, అరుణోదయ పాఠశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## క్రీడలలో బి.ఆర్.ఆక్స్ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ




**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**అమరావతి స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్-2026 నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించబడిన క్రీడలలో కందుకూరు బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. అండర్-17 విభాగంలో కనమర్లపూడి వెంకట సౌరీష్ (ఆర్చరీ, 20మీటర్స్ ), పి లక్ష్మీ దత్తు (ఖోఖో ) విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. వీరు ఫిజికల్ డైరెక్టర్స్ టి.అనిల్, కొండయ్య, జి వేణు ఆధ్వర్యంలో ఈ క్రీడలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ..నిరంతర సాధన ద్వారానే విద్యార్థులు ఈ ఫలితాలను సాధించినట్లు పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్ బి.నరేంద్ర బాబు,డీన్, ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా....**మార్కాపురం జిల్లా కలెక్టరేట్ లో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ పనులు, ఆర్ అండ్ ఆర్ పురోగతి పై మంత్రులు నిమ్మల రామానాయుడు, ఆనం రాం నారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి, కాకర్ల సురేష్, ఉగ్ర నరసింహ రెడ్డి, అశోక్ రెడ్డి, యర్రగొండ పాలెం టీడీపీ ఇంచార్జి ఎరిక్షన్ బాబు, జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, ఓ.ఎస్.డి నవజ్యోతి మిశ్రా, ఇరిగేషన్ అడ్వైజర్ ఎం. వెంకటేశ్వరరావు, వెలిగొండ ప్రాజెక్ట్ సిఈ రమేష్, మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.....

## చికిత్స కోసం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేత! ఎం ఎల్ ఏ కావ్య

**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**కావలి నియోజకవర్గం, బోగోలు మండలం లోని, నాగులవరం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి తిరుమల రాజు ఇటీవల అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ఆయనను మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

కిమ్స్ హాస్పిటల్‌లో వైద్యులు పలు వైద్య పరీక్షలను నిర్వహించి, తిరుమల రాజుకు మరింత చికిత్స అవసరమని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. చికిత్సకు అయ్యే ఖర్చు అధికంగా ఉండటంతో, ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఆ కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. వైద్య ఖర్చులను భరించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో కుటుంబ సభ్యులు సహాయం కోసం ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డినుఆశ్రయించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులుఆయన ను కలిసి తమ్మిశెట్టి తిరుమల రాజు ఆరోగ్య పరిస్థితి, ఆసుపత్రిలో కొనసాగుతున్న చికిత్స, కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి వివరించారు. కుటుంబ సభ్యుల సమస్యను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెంటనే స్పందించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో చికిత్స కోసం రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని ఎల్ ఓ సి ద్వారా మంజూరు

చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన రూ. 2 లక్షల మొత్తాన్ని ఎమ్మెల్యే కార్యాలయంలో కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యేతమ్మిశెట్టి తిరుమల రాజుకు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకోవాలనిఆకాంక్షించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో వైద్య ఖర్చులు భారంగా మారుతున్న నేపథ్యంలో, ఆపదలో ఉన్న



వారికి ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని అందించడంతో పాటు, తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఎల్లప్పుడూ చొరవ చూపుతున్నారనికుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తమ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్న సమయంలో తమ సమస్యను అర్థం చేసుకుని వెంటనే స్పందించి రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కు తమ్మిశెట్టి తిరుమల రాజు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలను తెలిపారు. ఈ సహాయం తమ కుటుంబానికి ఎంతో అండగా నిలుస్తుందని, చికిత్స కొనసాగించేందుకు ధైర్యాన్ని ఇచ్చిందని వారు తెలిపారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి చేస్తున్న కృషిని పలువురుఅభినందించారు.

## పంటలపై అవగాహన పెం చుకోవాలి!, ఏవో కె.వి శేషారెడ్డి



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మండలం లోని అంకభూపాలపురం రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సమగ్ర పంటలయాజమాన్యం పోషకాల యాజమాన్య పద్ధతులపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం గురువారంజరిగింది. ఆత్మ ప్రకాశం జిల్లా సౌజన్యంతో మండల వ్యవసాయ అధికారి కె.వి. శేషా రెడ్డి కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా కె.వి. శేషారెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలోని రైతులందరూ విభిన్న రకాల పంటలపై తగిన అవగాహన పెంచుకోవాలని, ఆధునిక పద్ధతులు పాటించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా స్థానికంగా సాగుచేసే మినుము, వరి, సజ్జ, పత్తి, పొగాకు తదితర పంటల సాగు విధానాలు, వాటి యాజమాన్య పద్ధతులపై రైతులకు ఆయన కూలంకషంగా వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, 'ఎల్ నినో' ప్రభావం పంటలపై ఎలా ఉండబోతోందో అధికారుల బృందం వివరించింది. వాతావరణ మార్పుల నుండి పంటలను రక్షించుకోవడానికి ముందస్తుగా తీసుకోవలసిన భద్రతా చర్యలను, మెలకువలను రైతులకు సూచించారు. అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేసి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలకు తగిన సలహాలు, సూచనలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో సబ్-డివిజన్ టెక్నికల్ వ్యవసాయ అధికారి జి. మధు, ఆత్మ సిబ్బంది వీరాంజనేయ కేశవ్, మండల వ్యవసాయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఘనంగా తిరంగా సైకిల్ ర్యాలీ నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు

**క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా.....** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని జాతీయ జెండాలను చేతబట్టి దేశభక్తిని చాటారు.

ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., మాట్లాడుతూ, జాతీయ జెండా మనందరి గర్వానికి ప్రతీక అని, దేశ ఐక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. తిరంగా ర్యాలీలో అధికారులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.హర్ ఘర్ తిరంగా స్ఫూర్తితో ప్రజల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత భావాన్ని మరింతగా పెంపొందించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, దేశ సమగ్రత, ఐక్యత, శాంతిభద్రతలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తిని ప్రజల్లో మరింతగా పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఘనంగా తిరంగా ర్యాలీ నుంచి కాపాడటం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. వి సాగర్ గ్రో స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ఎస్. డి ప్రసాద్ బాబు పాజిటివ్ పి. పి.ఎన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. ఎస్ ఓ పి సాయి హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, గ్రో, సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు బి. దుర్గా సురేంద్ర జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి స్వరూప్ కుమార్ కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. నిర్వహించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) యన్.యుగంధర్ బాబు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, ఒంగోలు టు టౌన్ సీఐ వీర



నాయక్ ఒంగోలు రూరల్ సీఐ శేషారిగి రావు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ హాజరత్తయ్య, ఆర్ఐలు సీతారామిరెడ్డి,సురేష్ బాబు, ఆర్ఎస్ఐలు ఏఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు......

# స్వాతంత్ర్య సమర స్ఫూర్తితోమరింత అభివృద్ధి దిశగా పయనిద్దాం !. జిల్లా కలెక్టర్ రాజాబాబు పిలుపు



ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,జిల్లా కేంద్రమైన ఒంగోలు త్రివర్ణ శోభితమయింది. గురువారం ఉదయం విద్యార్థులు, వివిధ శాఖల ప్రభుత్వ సిబ్బంది, ప్రజలు, స్థానిక ప్రముఖులు సుమారు 3వేల మంది జాతీయ పతాకాలను చేతబూని చేపట్టిన ర్యాలీతో ట్రంక్ రోడ్ కిక్కిరిసింది. వివిధ యూనిఫారాలు ధరించి ప్రకాశం భవనం నుంచి మినీ స్టేడియం వరకు జరిగిన మారథాన్ ర్యాలీ, వందేమాతరం నినాదాలతో సాగింది. జిల్లా కలెక్టర్ .పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి నేతృత్వంలో సాగిన ఈ ర్యాలీ ప్రజల్లో దేశ భక్తిని పెంచి స్వాతంత్ర్య సమర స్ఫూర్తిని నింపింది.

మినీ స్టేడియంలో ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేటి మన స్వతంత్ర భారతదేశం అన్నారు. ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎంతో అభివృద్ధిసాధించామన్నారు. అన్ని రంగాలలో దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మరింత సమిష్టిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ప్రతి ఒక్కరం ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించుకుని వికసిత భారత్, స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలకు అనుగుణంగా తమ వంతు బాధ్యత నిర్వహించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు. స్వాతంత్ర్య పోరాట విలువలను భావితరాలకు తెలిపేలా ఐదు రోజులపాటు హర్ ఘర్ తిరంగా, సెల్ఫీ, మొక్కలు నాటడం, తిరంగా ర్యాలీలు నిర్వహించడం వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ప్రతి ఒక్కరూ వీటిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దిశగా పాల్గొంటామంటూ ఈ ర్యాలీలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ మారథాన్ ర్యాలీలో డీఆర్వో పి.వి. రమణ, జడ్పీ సీఈవో చిరంజీవి, డిఆర్డిఏ పిడి నారాయణ, డీఈవో రేణుక, డ్వామా పిడి జోసఫ్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఐసిడిఎస్ పిడి పద్మ సునంద, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, స్టెప్ సీఈవో రమణ, జిల్లా స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా పర్యాటక అధికారి రవికుమార్, భూగర్భ జలవనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, డిటిసి సుశీల, డి.ఎస్.పి. శ్రీనివాసరావు, ఏపీఎస్ఆర్టీసీ సూపర్వైజర్ ఫణి కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, డిఎస్డివో రాజరాజేశ్వరి, యువజన వ్యవహారాల అధికారి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీలోపాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి, సబ్ కలెక్టర్, అధికారులు, నేతలు

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,పట్టణంలో దేశభక్తి వెల్లివిరిసింది. 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని గురువారం ఉదయం నిర్వహించగా, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పలు రాజకీయ పార్టీల నేతలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సమైక్యవాదాన్ని చాటిచెప్పారు. ఎల్ఐసి కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన సైకిల్ ర్యాలీలోఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ కే.అనూష , సిఐ అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. చివరగా అందరి చేత దేశభక్తి ప్రతిజ్ఞ చేయించారు.

ఆయన మాట్లాడుతూ 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఇంటింటా ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేయాలన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారి త్యాగాలను గుర్తు చేసుకోవటంతో పాటు వారి జీవితాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు పలు పాఠశాలల విద్యార్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, మెప్మా సిబ్బంది, పొదుపు గ్రూపు మహిళలు, ఇంకా పలురా అనేక రంగాలకు చెందినవారు జాతీయ జెండాలు చేతబట్టి, నినాదాలు చేసుకుంటూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు



దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉన్నం వీరాస్వామి, పిడికిటి వెంకటేశ్వర్లు, కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, బిజెపి నాయకులు వరప్రసాదరావు, రాయపాటి శ్రీనివాసరావు, చనమాల శ్రీధర్, అన్న క్యాంటీన్ చైర్మన్ కొండలరావు, ఏఎంసి డైరెక్టర్ మాదాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన ట్రైనీ అసిస్టెంట్ కమిషనర్లు







క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ శ్రీసిటీ, ఆగష్టు 14, 2026: రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖకు చెందిన 21 మంది ట్రెయినీ అసిస్టెంట్ కమిషనర్లు తమ అధ్యయనంలో భాగంగా శ్రీసిటీని సందర్శించారు. రాష్ట్ర పన్నుల విభాగం (జీఎస్టీ) జాయింట్ కమిషనర్ మురళీకృష్ణ నేతృత్వంలో విచ్చేసిన బృందానికి శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీకి జాతీయ స్థాయి ప్రమాణాల కేంద్రంగా గుర్తింపు లభించడం పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి గర్వం వ్యక్తం చేశారు. తమ పారిశ్రామికవాడ అమలు విధానాన్ని అధికారులు, పాలనా నిపుణులు అధ్యయనం చేయడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. వారితో మా ప్రయాణం, అనుభవాలను పంచుకోవడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీసిటీ అభివృద్ధి ప్రస్థానం, ఎదుర్కొన్న సవాళ్లు, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, ఇతర ప్రత్యేకతలపై శ్రీసిటీ అధికారులు వారికి సమగ్ర అవగాహన కల్పించారు. 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమాల్లో శ్రీసిటీ పోషిస్తున్న కీలక పాత్రను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అదేవిధంగా పన్నులు, ఎగుమతి సుంకాలు, ఇతర ఆదాయ మార్గాల ద్వారా జాతీయ ఖజానాకు శ్రీసిటీ అందిస్తున్న గణనీయమైన సహకారాన్ని కూడా వివరించారు. శ్రీసిటీలోని సమగ్ర ప్రణాళిక, అద్భుత మౌలిక వసతులు, సుస్థిర అభివృద్ధి విధానాలను ట్రెయినీ అధికారులు ప్రశంసించారు. పట్టణ మరియు పారిశ్రామిక అభివృద్ధికి అనుసరించదగిన ఒక చక్కని నమూనాగా శ్రీసిటీని వారు అభివర్ణించారు. శ్రీసిటీ అధికారులతో చర్చల అనంతరం, ట్రైనీ అధికారుల బృందం స్థానిక వరుణ్ బెవరేజెస్ (పెప్సికో), బ్లూ స్టార్, బాల్ కార్పొరేషన్ పరిశ్రమల సందర్శించి, అక్కడ అంశాలను ఆరా తీసింది.

# రైతు పొలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13: బీర, మిర్చి, బెండకాయ, వంకాయ, సొర, బంతిపూల సాగును అడిగి తెలుసుకొని అభినందించిన కలెక్టర్

రెండు ఎకరాల్లో ఆరు రకాల పంటలు వేస్తున్న రైతు వెంకటరెడ్డి

ఒకే రకం పంట వేసి నష్టపోకుండా విభిన్న రకాల పంటలు సాగు చేస్తూ లాభాలు గడిస్తున్న రైతును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక రైతు పాశం వెంకటరెడ్డి పొలాన్ని కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా పొలంలో సాగు చేస్తున్న పంటల వివరాలను, అనుసరిస్తున్న పద్ధతులను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వెంకటరెడ్డి తనకున్న రెండు ఎకరాల భూమిలో ఒకే రకం పంటపై ఆధారపడకుండా బీర, మిర్చి, బంతి, బెండ, దోస వంటి ఆరు రకాల పంటలను సాగు చేస్తున్నట్లు తెలిపారు.

ఎకరానికి తగ్గట్లుగా విభిన్న సాగు

పంట దిగుబడి, మార్కెటింగ్ వివరాలను రైతు కలెక్టర్‌కు వివరించారు. 30 గుంటల్లో వేసిన మిర్చి పంట ద్వారా దాదాపు 10 టన్నులు, బీర ద్వారా 4 టన్నులు, బంతి పూల ద్వారా టన్నున్నర నుంచి 2 టన్నులు, అలాగే బెండ, దోస సాగు ద్వారా మరో టన్ను వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒకే పంట వేసి నష్టపోయే కంటే, ఇలా విభిన్న పంటలు వేయడం ద్వారా నిరంతరం



ఆదాయం పొందవచ్చని వెల్లడించారు. రైతు ఆదర్శవంతమైన సాగు పద్ధతులను కలెక్టర్ అభినందించారు. అదేవిధంగా శ్రీనివాస్ పురం గ్రామానికి చెందిన పారుపల్లి శ్రీనివాసరావు (శ్రీ శ్రీ) సంపూర్ణ సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న ఐదు ఎకరాల డ్రాగన్ తోటను కూడా పరిశీలించారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ పనులను నాణ్యతగా జరగాలి.. అంచూరి వెంకట్ రెడ్డి (పామూరు మండలం టిడిపి ఉపాధ్యక్షులు)



పామూరు, ఆగస్టు 13, క్రైం కౌంటర్ ( ఏడుకొండలు)ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో గురువారం గోపాలపురం గ్రామం లో 42 లక్షల రూపాయలతో విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ పనులను పామూరు మండల టిడిపి ఉపాధ్యక్షులు అంచూరి వెంకటరెడ్డి పరిశీలించారు. అనంతరం నాణ్యతతో కూడిన పనులను చేపట్టాలని గుత్తేదారుని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ చైతన్య సమితి అధ్యక్షులు మార్కాపురం జిల్లా ఓగూరు ఏడుకొండలు, పాలపర్తి రాము 273 బూతు ఇంచార్జ్. కె ఎస్ ఎస్ సభ్యులు నేలపాటి మాలాద్రి . గంధం హరిబాబు డీలర్.ఎద్దుల శివ .తదితరులు పాల్గొన్నారు

## తిరంగా ర్యాలీ లో పాల్గొన్న ఎమ్మెల్యే,డటీడీపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సునీల్ కుమార్.




క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ గూడూరు గూడూరు పట్టణం లోనితిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పాల్గొని ఎందరో మహానుభావులు త్యాగాలు ఫలితమే మనం ఈరోజు జాతీయ జెండాను ఊరేగింపు గా నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈరోజు 13వ తేది నుండి 15వరకు ప్రతీ ఇంటి పైన జాతీయ మువ్వన్నెల జెండా ఎగురావేయాలని పిలుపు ఇచ్చారని, అదేవిధంగా మన నియోజకవర్గం లోని ప్రతీ ఇంటి పైన జాతీయ జెండా రెప రెప లాడే లాగా చూడాలని ప్రజలకు తెలియజేశారు. గూడూరు బీజేపీ నాయకులు నిర్వహించిన తిరంగా ర్యాలీ లో భాగంగా రైల్వే స్టేషన్ నుండి టవర్ క్లాక్ సెంటర్ వరకు తిరంగా ర్యాలీ లో పాల్గొన్న గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు బిల్లు చెంచురామయ్య, రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి, చెన్నారు టీడీపీ సీనియర్ నాయకులు చిన్న ఎంతీ,టీడీపీ మాజీ కౌన్సిలర్ ముమ్మడి వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు దయాకర్, శివాలయం చైర్మన్ బాలయ్య నాయుడు,పట్టణ నాయకులు చంద్రమౌళి, వేముల సునీల్ పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13:నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పనులు, మౌలిక వసతులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, లబ్ధిదారులకు పంపిణీ ఈ కార్యక్రమం చేపడతామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో మిగిలిన పనులను పూర్తి చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. సంస్థ, గ్రో, సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు బి. దుర్గా సురేంద్ర ఎస్ కె. పీర్ భాష, వెంకటేశ్వరరావు లింకు వర్కర్ స్కీమ్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి స్వరూప్ కుమార్ అదనపు కలెక్టర్ వెంట హౌసింగ్ పీడీ లోకిలాల్, హౌసింగ్ డీఈ అబ్దుల్ వజీద్, ఏఈ ప్రీతి, మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీత రమేష్, కమిషనర్ గురులింగం, వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మీ సైదులు, మున్సిపల్ కౌన్సిలర్లు, హౌసింగ్, సంస్థ, గ్రో, సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు బి. దుర్గా సురేంద్ర ఎస్ కె. పీర్ భాష, వెంకటేశ్వరరావు లింకు వర్కర్ స్కీమ్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి స్వరూప్ కుమార్ కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతర్ మండి మొదటి వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొన్న దారపనేని




పామూరు, ఆగస్టు 13, క్రైం కౌంటర్ (ఏడుకొండలు) కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామస్తులు విజయవాడ మొగల్రాజపురం లో నిర్వహిస్తున్న జాతర మండి బిరియాని రెస్టారెంట్ కస్టమర్ దేవుళ్ళ సహాయ సహకారాలతో దిగ్విజయంగా మొదటి వార్షికోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని కేక్ కట్ చేసి రెస్టారెంట్ నిర్వహకుల కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలని, కోరారు. రెస్టారెంట్ నిర్వాహకులు దారపనేని ని దృశ్యాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెద మాల కొండయ్య, చిన్న మాల కొండయ్య (బొజ్జయ్య) మాధవరావు, మానం కొండల్ రావు, మానం మల్లికార్జునరావు, మానం కిరణ్, మిత్రులు శ్రేయోభిలాషులు, కస్టమర్లు పాల్గొన్నారు

## కన్నా లక్ష్మీనారాయణ ను సన్మానించిన సత్తెనపల్లి మండల పరిషత్ అధికారులు




క్రైమ్ కౌంటర్ న్యూస్....గుంటూరు జిల్లా......సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ 50 ఏళ్ళ రాజకీయ జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా.. గురువారం గుంటూరు శ్రీ కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కన్నా ను సత్తెనపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఘనంగా సన్మానించి, గోల్డ్ ప్యాకెట్ గిఫ్ట్ ను బహుకరించారు. సత్తెనపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బండి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎం.పి.డి.ఓ లు తోకల సుధారాణి, ఎ. కిషోర్, మండల పంచాయతీ కార్యదర్శులు రాజేష్, సురేష్, శ్రీను, లతీఫ్, వీరాంజనేయులు, గౌస్ బాషా, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.....

## మార్కాపురం కలెక్టరేట్ కు చేరుకున్న మంత్రి నిమ్మల...



క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....మార్కాపురం కలెక్టరేట్లో వెలిగొండ ప్రాజెక్టు అధికారుల సమీక్ష సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వచ్చిన సందర్భంగా పుష్పగుచుం అందించిన కలెక్టర్ విజయ సునీత....

## చౌటుప్పల్ ఫోటో, వీడియోగ్రాఫర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13:చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి ఆధ్వర్యంలో ఈ ఎన్నికల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ నిరంతరం శ్రమించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.గౌరవాధ్యక్షులు తోర్పునూరి సాయిలు గౌడ్, చింతల గణేష్, కత్తుల రవి, భారత మధు, వరగంటి వెంకటేష్, నందగిరి పరమేష్, జక్క చలమంద రెడ్డి, బోడిగే ప్రభాకర్, ?అధ్యక్షుడు సుక్క స్వామి,

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, పోలీస్ పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించిన మార్కాపురం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.,

### 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా.....జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని ఎస్వీకేపీ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను మార్కాపురం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరేడ్ ప్రాంగణం, వేదిక నిర్మాణం, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, అధికారుల కూర్చునే ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజలకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. వేడుకలకు ముఖ్య అతిథులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, విద్యార్థులు, ప్రజలు హాజరు కానున్న నేపథ్యంలో పటిష్టమైన భద్రతా చర్యలు, బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ , అధికారులను ఆదేశించారు.

అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన పోలీస్ పరేడ్ రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ ,, పరిశీలించారు. ముందుగా గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనం ఎక్కి పోలీస్ బలగాల కవాతును పరిశీలించారు.

పరేడ్ నిర్వహణలో పాటించాల్సిన క్రమశిక్షణ, కవాతు నిర్వహణలో మెళకువలు, బృందాల సమన్వయం తదితర అంశాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. దినోత్సవ వేడుకలలో రెట్టించిన ఉత్సాహంతో కవాతు ప్రదర్శన చేయాలని జిల్లా ఎస్పీ , సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఓఎస్డీ (అడ్మిన్)శ్రీ నవజ్యోతి మిశ్రా, ఐపీఎస్., గారు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్ఐ రమణారెడ్డి, మార్కాపురం టౌన్ ఎస్ఐ విశ్వనాథరెడ్డి, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.....











## ఘనంగా తిరంగా సైకిల్ ర్యాలీ నిర్వహించిన .. ఎస్ ఐ కె అనుక్







పామూరు, ఆగస్టు 11, క్రైం కౌంటర్ (ఏడుకొండలు)హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పామూరు పట్టణంలో ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేనుసారం , పామూరు సర్టిఫికెట్ ఇన్స్పెక్టర్ డి వినోద్ కుమార్ ,సబ్ ఇన్స్పెక్టర్ కె అనుక్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొని జాతీయ జెండాలను చేతబట్టి దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా ఎస్సై కె అనుక్ మాట్లాడుతూ, జాతీయ జెండా మనందరి గర్వానికి ప్రతీక అని, దేశ ఐక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. తిరంగా ర్యాలీలో అధికారులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.హర్ ఘర్ తిరంగా స్ఫూర్తితో ప్రజల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత భావాన్ని మరింతగా పెంపొందించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, దేశ సమగ్రత, ఐక్యత, శాంతిభద్రతలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తిని ప్రజల్లో మరింతగా పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రెండు రోజుల నుంచి పామూరు సర్కిల్, పోలీస్ స్టేషన్ విద్యుత్తు అలంకరణతో స్వాతంత్ర ఉద్యమ శోభ ప్రజలను ఆకర్షించాయి.

## డాక్టర్ పి మల్లికార్జున్ రెడ్డి కి ప్రజల హారతులు





పామూరు, ఆగస్టు 13, క్రైం కౌంటర్ ( ఏడుకొండలు) కనిగిరి నియోజకవర్గంలో గ్రామ ప్రజలు ముందుగా డాక్టర్ పోలినేని మల్లికార్జున్రెడ్డిని హారతులతో స్వాగతించి తమ అభిమానాన్ని మహిళలు చాటుకుంటున్నారు. అందుకు కారణం నిలవధికంగా 40 వారాలుగా ఉచిత వైద్య సేవలు, అన్న వితరణ కార్యక్రమాలు చేయటం. ఇటువంటి కార్యక్రమాలు కనిగిరి నియోజకవర్గంలో ఎప్పుడూ నిరంతరితంగా జరగలేదని కనిగిరి నియోజకవర్గం ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటువంటి వ్యక్తులు రాజకీయంలోకి వచ్చి ప్రజలకు మంచి చేయాలని భావనను వారికుంటుంది అందుకని ప్రజలందరూ రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నట్లు చర్చలు జరుగుతున్నాయి. ఇందుకు కారణం ప్రతి కార్యక్రమంలో ప్రజలతో సహనంతో, వారి కుటుంబ సభ్యులు విధంగా వారికి ఏమి కావాలి, ఎటువంటి సేవలు అందించాలి అని ప్రజలను అరగటం , వారికి ఉపయోగపడంగా సేవలు చేయటం యువ సముద్రం వ్యవస్థాపకులు డాక్టర్ మాధవరెడ్డి, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి సేవలు అందిస్తున్నారు. అందులో భాగంగా 40 వ వ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ సిఎస్ పురం కోమటిగుంట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పామూరు 'మల్లికార్జున్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్' ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. ఈ క్యాంపులో ప్రత్యేకత ఏమిటంటే రాత్రి 10 వరకు కూడా పేషెంట్లకు ఉచిత సేవలు అందించడం గ్రామ ప్రజలు అభినందించారు. ఈ క్యాంపులో సుమారు 400 మంది రోగులకు ఉచితంగా ఓపి పరీక్షలు చేశారు. అలాగే ఉచితంగా బిపి, ఈసీజీ మరియు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి మందులు చేశారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించిన వైద్యులు డాక్టర్ పి. మల్లికార్జున్ రెడ్డి ప్రజలు అభినందించారు.

## సంక్షేమ పథకాలను వివరిస్తున్న.. షేక్ హాజీ గౌస్, నల్లబోతుల వెంకటేశ్వర్లు



**పామూరు, ఆగస్టు 13, క్రైం కౌంటర్ ( ఏడుకొండలు)** ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మరియు కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి ఆదేశాలతో పామూరు మండలం ఇనిమెర్ల గ్రామం ఫోకస్ బూత్ నెంబర్లు 253,254 లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోని గురువారం కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను దిగ్విజయంగా పూర్తిచేసిన సందర్భంగా (డోర్ టు డోర్ ) "ఇంటింటికి తెలుగుదేశం"కార్యక్రమాన్ని ప్రచారము చేస్తూ ఈ రెండు సంవత్సరాల కాలంలో టీడీపీ ప్రభుత్వం సాధించిన ప్రగతి, అందించిన సంక్షేమపథకాలు మరియు చేసిన అభివృద్ధి పనులను ప్రతియింటికి పాంప్లెట్ ద్వారా తెలియపరచిన పామూరు మండల టీడీపీ ప్రధానకార్యదర్శి షేక్ హాజీగౌస్. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు, యూనిట్ ఇంచార్జి జడ సురేష్, 253 బూత్ ఇంచార్జి అమ్ములూరి రవికుమార్, 254 బూత్ ఇంచార్జి నల్లబోతుల నాగేంద్ర, సలాం ఖాజామొహిద్దీన్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## పాడి దాణాను సద్వినియోగం చేసుకోవాలి: పశువైద్యుడు రమేశ్..!



**పెద్దవదుగూరు ఆగస్టు 13 : క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** వ్యవసాయంతో పాటు పాడి పోషణపై దృష్టి సారించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పశువైద్యుడు రమేశ్ సూచించారు. మండల కేంద్రంలో గురువారం పాడి రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరైన పశువుల దాణాను 50 శాతం సబ్సిడీపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించడం ద్వారా పాల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఈ సబ్సిడీ దాణాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాడి రైతులు, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు..

## విద్యార్థి సమస్యల పరిష్కారంలో ముందుండాలి

**నజీమ్ పటేల్‌కు కేటీఆర్, హరీశ్‌రావు, క్రాంతికిరణ్ ఆశీస్సులు**



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగస్టు 13:** భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి నజీమ్ పటేల్ జన్మదినం సందర్భంగా ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌లను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నజీమ్ పటేల్‌కు శాలువా కప్పి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాసేవతో పాటు విద్యార్థుల సమస్యల పరిష్కారంలో నజీమ్ పటేల్ ఎప్పుడూ ముందుండాలని వారు ఆకాంక్షించారు. భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నజీమ్ పటేల్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్, హరీశ్‌రావు మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి, విద్యార్థుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.
కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు సాయి, పార్టీ సామాజిక మాధ్యమాల సమన్వయకర్త అల్లం పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన జర్మనీ కాన్సుల్ జనరల్

## - వ్యాపార అనుకూలతలు, పెట్టుబడి అవకాశాల పరిశీలన







**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ శ్రీసిటీ, ఆగస్టు ,** చెన్నైలోని జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ ఆయనకు సాదర స్వాగతం పలికారు.
కాన్సుల్ జనరల్ తో చర్చల సందర్భంగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ, శ్రీసిటీ పారిశ్రామిక ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో శ్రీసిటీ అంతర్జాతీయ పెట్టుబడిదారులకు అనువైన వేదికగా ఎదిగిందన్నారు. బెల్ ఫ్లేవర్స్ & ఫ్రాగ్రెన్సెస్, నాఫ్, కాంక్నో బెర్గ్ వంటి జర్మన్ కంపెనీలు ఇప్పటికే శ్రీసిటీలో విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. జర్మనీ నుంచి మరిన్ని పెట్టుబడులకు ఈ పర్యటన దోహదపడుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.
శ్రీసిటీ సమగ్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ ద్వారా ఒనగూరే వివిధ ప్రయోజనాలను కాన్సుల్ జనరల్ కు వివరించారు. కేంద్ర ప్రభుత్వ పన్ను రాయితీలు, సబ్సిడీలతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పెట్టుబడిదారుల అనుకూల విధానాలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న '3వ' విధానం వేగం (రాజావవం), స్థిరత్వం (స్థిఅశ్రీత్వం), సేవలు (సేవతీ-జఅవివ) ద్వారా ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోనే అత్యంత ప్రాధాన్యమైన పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దబడుతున్నట్లు వివరించారు. ఇంకా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సమగ్ర నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు కూడా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.
శ్రీసిటీ ప్రణాళిక, ఆధునిక మౌలిక వసతులు, వ్యాపార అనుకూల వాతావరణాన్ని మైఖేల్ హాస్పర్ ప్రశంసించారు. శ్రీసిటీ ఒక ప్రపంచస్థాయి పారిశ్రామిక నమూనాగా అభివర్ణించారు. జర్మనీకి భారత్ కీలక వాణిజ్య భాగస్వామిగా పేర్కొన్న ఆయన, భారతదేశంలో విస్తరిస్తున్న మార్కెట్, పెట్టుబడి అనుకూల ప్రభుత్వ విధానాలు ఇరు దేశాల మధ్య వాణిజ్య, పారిశ్రామిక సహకారానికి అపారమైన అవకాశాలను కల్పిస్తున్నాయని తెలిపారు. తయారీ రంగానికే పరిమితం కాకుండా విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల్లోనూ భారత్--జర్మనీ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని హాస్పర్ పేర్కొన్నారు. ముఖ్యంగా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, విద్యా సంస్థలు--పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించడం ద్వారా ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.తన పర్యటనలో భాగంగా కాన్సుల్ జనరల్ శ్రీసిటీలోని పలు కీలక సదుపాయాలను సందర్శించారు. జర్మనీకి చెందిన నాఫ్ (ఖఅఖబఐ) పరిశ్రమను సందర్శించి, అక్కడి సిబ్బందితో ముచ్చటించారు. ప్లాంట్‌లో ఉత్పత్తి కార్యకలాపాలు, ఇతర అంశాలను ఆయన పరిశీలించారు. ఈ పర్యటన భారత్--జర్మనీ మధ్య వ్యాపార, పారిశ్రామిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగుగా నిలవడంతో పాటు అంతర్జాతీయ పెట్టుబడులకు ప్రముఖ గమ్యస్థానంగా శ్రీసిటీని మరింత బలోపేతం చేయనుంది.

# రాయల చెరువు బాధిత రైతులకు రూ.1.09 కోట్ల ఆర్థిక సాయం



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ కేవీబీ పురం:** సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీ పురం మండలంలో సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం పర్యటించారు. ఈ సందర్భంగా మండల ప్రజలు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చుతూ, పూలమాలలతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు.నవంబర్‌లో కేవీబీ పురం మండల కేంద్రంలోని రాయల చెరువు అకస్మాత్తుగా తెగిపోవడంతో కళత్తూరు, పాతపాలెం, ఒళ్లూరు గ్రామాలకు చెందిన రైతుల పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అసెంబ్లీ వేదికగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం పెద్దల దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేశారు.ఎమ్మెల్యే కృషి ఫలితంగా రాయల చెరువు బాధిత రైతులకు కూటమి ప్రభుత్వం తరఫున రూ. 1,09,13,000 ఆర్థిక సహాయం మంజూరైంది. కేవీబీ పురంలో నిర్వహించిన కార్యక్రమంలో బాధిత రైతులకు నష్టపరిహార చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు. "ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం" అనే విషయాన్ని గుర్తుంచుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.
సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాల ప్రజలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. అవసరమైన సమస్యలను ఎంఆర్ఓ, ఎంపీడీఓ, పోలీసు అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పుడు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అనవసరంగా కేసుల వరకు వెళ్లడం వల్ల ప్రయోజనం ఉండదని సూచించారు.రైతుల కష్టాలను గుర్తించి అసెంబ్లీ వేదికగా తమ సమస్యను ప్రస్తావించి, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గారికి రాయల చెరువు బాధిత రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీబీ పురం మండల ప్రజలు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 200 మీటర్ల త్రివర్ణ పతాకంతో ఘనంగా ర్యాలీ



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగస్టు 13:**స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో బుధవారం 200 మీటర్ల త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఒంటెద్దు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జాతీయ జెండాలను చేతబూని ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, ఆత్మనిర్భరత, జాతీయ ఐక్యత దిశగా ముందుకు సాగుతోందన్నారు. మోదీ ఇచ్చిన 'హర్ ఘర్ తిరంగా' పిలుపు దేశ ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని మరింత పెంపొందిస్తోందని తెలిపారు.స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటడం అభినందనీయమని పేర్కొన్నారు. 'భారత్ మాతాకీ జై', 'వందే మాతరం', 'జైహింద్' నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది.దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల స్వచ్ఛంద సంస్థ, గ్రో, సినార్డ్ ప్రోగ్రామ్ మేనేజర్లు బి. దుర్గా సురేంద్ర ఎస్ కె. పీర్ భాష, వెంకటేశ్వరరావు లింకు వర్కర్ స్కీమ్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ గాలి కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.స్వరూప్ కుమార్ కమ్యూనిటీ సపోర్ట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధి, జాతీయ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

PRGI : APTEL/25/A2844



# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 256 క్రిష్ణా శుక్రవారం 14- 08 - 2026 పేజీలు : 4 వెల. 2

రిపోర్టర్లు కావలెను
క్రైం కౌంటర్
తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.
సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349



## వద్దన్నా వరిసాగే..

**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13:** ఎల్‌నినో పరిస్థితులు నెలకొన్నా రైతులు వరి సాగుపైనే మొగ్గు చూపుతున్నారు. చివరి దశలో పం టలు ఎండిపోకుండా ఉండేందుకు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచిస్తున్నా కూడా రైతులు ముమ్మరంగా వరి నాట్లు వేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం 2,11,611 ఎకరాలకు గాను, ఇప్పటి వరకు 2,05,112 ఎకరాల్లో 98.9 శాతం వరి నాట్లు వేశారు. పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో చిన్న నీటి వనరులైన చెరువులు, కుంటల్లోకి నీళ్లు రావడంతో పాటు బోరు బావులు, వ్యవసాయ బావుల్లో కూడా భూగర్భ జలాలు పెరగడంతో రైతులు ధైర్యం చేసి వరి నాట్లు వేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా రైతాంగం శ్రీరాంసాగర్ ప్రాజెక్టుపైనే ఆధారపడి పంటలను సాగు చేస్తోంది. ఎస్సారెస్పీ డి-83, డి-86 కాలువల ద్వారా దాదాపు లక్షా 76 వేల ఎకరాలకు యేటా సాగు నీరందుతున్నది. అయితే ఎస్సారెస్పీ ప్రాజెక్టు పరిస్థితి ఆశాజనకంగా లేదు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 80.5 టీఎంసీలకు గాను ప్రస్తుతం 43.65 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ప్రాజెక్టులోకి 60 టీఎంసీలు వస్తే గానీ, ఆయకట్టు భూములకు నీటిని విడుదల చేసే అవకాశాలు లేవు. ప్రాజెక్టు ఎగువ భాగాన మహారాష్ట్ర పరిధిలో గల గైక్వాడ్, విష్ణుపురి ప్రాజెక్టులు పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకున్నాయి. వాటి ఎగువ భాగాన కురిసే వర్షాల వల్ల వచ్చే వరద నీటిని వచ్చినట్లే దిగువకు వదిలి పెట్టనున్నారు. ఆ నీరంతా ఎస్సారెస్పీలోకి వస్తుంది. అయితే వర్షాలు పడక పోతాయా, 60 టీఎంసీలకు ప్రాజెక్టు చేరక పోతుందా అనే ఆశతో రైతులు ఉన్నారు. జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ నుంచి ఇప్పటి వరకు మిడ్ మానేరుకు సుమారు 16 టీఎంసీల నీటిని తరలించగా, అక్కడి నుంచి ఎల్‌ఎండీకి వదిలి పెడుతున్నారు. ఒకవేళ ఈ సీజన్‌లో ఎస్సారెస్పీకి సరిపడా నీళ్లు రాకుంటే లింకు కెనాల్ ద్వారా జిల్లాలోని ఎస్సారెస్పీ ఆయకట్టుకు ఎల్లంపల్లి నీటిని వాడుకునే అవకాశాలున్నాయి. ఆ భరోసాతోనే రైతులు ఎక్కువగా వరి నాట్లు వేస్తున్నారు..

జిల్లాలో 2,05,112 ఎకరాల్లో వరి నాట్లు..

ఖరీఫ్ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 2,79,517 ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న వివిధ రకాల పంటలను సాగు చేయనున్నారని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకు 2,57,661 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఇందులో వరి 2,11,611 ఎకరాలకు గాను, 2,05,112 ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేశారని జిల్లా వ్యవసాయ శాఖాధికారి బి శ్రీనివాస్ తెలిపారు. మిగతా పత్తి, మొక్కజొన్న పంటలు వేశారని తెలిపారు. వర్షాల రీత్యా సాధారణ వర్షపాతం 551.6 మిల్లీమీటర్లకు గాను, 581.9 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అంతర్గాం, కమాన్‌పూర్, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లో సాధారణా నికి మించి వర్షాలు కురవగా, జూలపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ మండలాల్లో సాధారణం కంటే తక్కువే వర్షం పడింది. మిగతా మండలాల్లో సాధారణ స్థితికి చేరుకున్నాయి. వర్షాలు పడడం వల్లనే రైతులు ఎక్కు వగా వరి నాట్లు వేస్తున్నారు. వారం రోజుల నుంచి అక్కడక్కడా చిరు జల్లులు మాత్రమే పడుతున్నాయి. ఆగస్టు, సెప్టెంబరు నెలలో భారీ వర్షాలు పడతాయని, ఎస్సారెస్పీ ద్వారా కూడా నీళ్లు వస్తాయనే భరోసాతో రైతులు నాట్లు వేస్తున్నారు. గత ఏడాది ఎస్సారెస్పీ నుంచి ఆగస్టు 17న ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. ఆ నీళ్లు జిల్లాకు చేరుకునే సరికి మూడు రోజులు పట్టింది.

## సీజేఐ ఆహ్వానంపై నిరసన



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13:** హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 2026 బ్యాచ్ విద్యార్థులకు సంబంధించి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. 2026లో నల్సార్ నుంచి న్యాయ పట్టా పొందిన విద్యార్థులను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు న్యాయవాదులుగా నమోదు చేయవద్దని అన్ని రాష్ట్రాల బార్ కౌన్సిళ్లను బీసీఐ ఆదేశించింది నల్సార్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడంపై కొందరు విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. 2026లో పట్టా పొందనున్న విద్యార్థులతో పాటు ఇతర బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులు కూడా ఈ అభ్యంతరాలకు మద్దతు తెలిపినట్లు సమాచారం. ఇటీవల ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన నిరసనలకు సంబంధించి సీజేఐ చేసిన వ్యాఖ్యలే విద్యార్థుల అభ్యంతరాలకు కారణంగా నిలిచాయి. ఈ నేపథ్యంలో బీసీఐ సంచలన నిర్ణయం తీసుకుంది సంబంధించి ప్రధానంగా ఎవరు ప్రచారాన్ని ప్రారంభిం చి, సమన్వయం చేశారో వివరాలతో కూడిన నివేదిక ఇవ్వాలని నల్సార్ విశ్వవిద్యాలయాన్ని బీసీఐ కోరింది.

## పిక్‌పాకెట్లకు చెక్ పెట్టిన నల్లగొండ టూ టౌన్ పోలీసులు.

### బస్టాండ్‌లో ముగ్గురు సభ్యుల ముఠా అరెస్ట్. పోలీస్ యంత్రాంగాన్ని అభినందించిన ఎస్పీ




**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13:** .నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల జేబుదొంగల ముఠాను నల్గొండ టూటౌన్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు, ఒక ఆటోరిక్షా, రూ.3,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన వారిలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్‌కు చెందిన సిరిగిరి కవిత (36), బొంతల నాగమణి (28)తో పాటు యాదాద్రి-భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలం డాకు తండాకు చెందిన వాంకుడోత్ ప్రసాద్ (31) ఉన్నారు. నిందితుల్లో కవిత, నాగమణి అక్కాచెల్లెళ్లు కాగా.. ప్రసాద్, నాగమణికి భర్త. ఈ ముగ్గురూ ఒక ముఠాగా ఏర్పడి ఆర్టీసీ బస్సులు, బస్టాండ్లు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రయాణికుల్లా నటిస్తూ పిక్‌పాకెటింగ్‌కు పాల్పడేవారు. ప్రయాణికుల దృష్టి మళ్లించి సెల్‌ఫోన్లు, నగదు కాజేయడం వీరి నైజం. విచారణలో వీరిపై గతంలో పటాన్‌చెరు, జీడిమెట్ల, ఎల్‌బీనగర్, హయత్‌నగర్ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు 16 కేసులు ఉన్నట్లు తేలింది. గతంలో చంచల్‌గూడ జైలుకు కూడా వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చారని పోలీసులు వెల్లడించారు. ఈ నెల 12న మధ్యాహ్నం నల్గొండ బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న ముగ్గురు మహిళా ప్రయాణికుల పెసర పంటల లాంటివి సులభంగా తీసుకోవచ్చని, అంతేకాక చౌడు నెలల్లో రేగు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలు కూడా వేసుకునేందుకు అవకాశం ఉందని, ఈ దిశగా రైతులు ఆలోచించి ఆరుతడి పంటలు ,ఉద్యాన పంటలు వేసుకునేలా చూడాల్సిందిగా ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,వ్యవసాయ సహాయ సంచాలకులు విజయేందర్ రెడ్డి, నుంచి రెండు సెల్‌ఫోన్లు, రూ.3,800 నగదును ఈ ముఠా చోరీ చేసింది. తిరిగి గురువారం ఉదయం 6 గంటల ప్రాంతంలో మళ్లీ దొంగతనానికి యత్నిస్తుండగా, పక్కా సమాచారంతో నల్గొండ టూటౌన్ పోలీసులు వీరిని అదుపులోకి తీసుకున్నారు. నల్గొండ డీఎస్పీ కే. శివరాం రెడ్డి పర్యవేక్షణలో, టూటౌన్ సీఐ కే. ఆది రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు డి. సైదాబాబు, జి. మానస, ఏఎస్ఐ ఎం. ఉమారాణి, హెచ్‌సీ డి. విజయకుమారి, సిబ్బంది రాధిక, బాలకోటి, షకీల్‌లు చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకున్నారు. సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## అవయవదానం.. ఓ జీవితానికి పునర్జన్మ!

### అపోహలు వీడి.. అవయవదానానికి ముందుకు రావాలి. డాక్టర్ భూషణ్ రాజు.




**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13:** అవయవదానం ద్వారా మరో వ్యక్తికి కొత్త జీవితాన్ని అందించవచ్చని నిమ్స్ నెఫ్రాలజీ విభాగం ప్రొఫెసర్, అధిపతి, ఎస్‌వోటీటీవో (జీవన్‌దాన్) విభాగాధిపతి డాక్టర్ శ్రీ భూషణ్ రాజు అన్నారు. ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కవాడిగూడలోని సీజీవో టవర్స్‌లో పీఐబీ హైదరాబాద్ ఆధ్వర్యంలో 'అవయవ దానం: అపోహలు--వాస్తవాలు' అంశంపై 'వార్త' మీడియా కార్యశాల నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ భూషణ్ రాజు మాట్లాడుతూ.ప్రోకో ద్వారా వచ్చాయని.. ఆ నిధులపై విచారణ జరిపి ఉద్యమకారుల కుటుంబాలకు పంచాలని డిమాండ్ చేశారు. కంఠంలో ప్రాణం ఉండగా బీఆర్ఎస్‌లో చేరే ప్రసక్తే లేదని కవిత తేల్చిచెప్పారు.వైద్యశాస్త్రం ఎంత అభివృద్ధి చెందినా మానవ అవయవాలను పూర్తిగా కృత్రిమంగా తయారు చేయడం సాధ్యం కాలేదన్నారు. అందువల్ల అవయవదాతలు, వారి కుటుంబాల ఉదారత ఎంతో విలువైనదని చెప్పారు. అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్న రోగులకు దానం చేసిన అవయవం కొత్త జీవితాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.దేశంలో అవయవ మార్పిడికి భారీ డిమాండ్ ఉండగా.. అందుబాటులో ఉన్న అవయవాలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ అంతరాన్ని తగ్గించాలంటే ప్రజల్లో అవయవదానంపై విస్తృత అవగాహన ోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర పెసర పంటల లాంటివి సులభంగా తీసుకోవచ్చని, అంతేకాక చౌడు నెలల్లో రేగు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలు కూడా వేసుకునేందుకు అవకాశం ఉందని, ఈ దిశగా రైతులు ఆలోచించి ఆరుతడి పంటలు ,ఉద్యాన పంటలు వేసుకునేలా చూడాల్సిందిగా ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,వ్యవసాయ సహాయ సంచాలకులు విజయేందర్ రెడ్డి, సన్నీ రాజ్, గిరిరాజు ,ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు ఉన్నారు.అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు.కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అవయవదానంపై ఉన్న అపోహలు, తప్పుడు ప్రచారాలను తొలగించడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని సూచించారు.దాత, గ్రహీతలకు వైద్యపరంగా సరిపోలని సందర్భాల్లో స్వాప్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ద్వారా అవయవ మార్పిడి చేసే అవకాశం ఉందని వివరించారు. కుటుంబాలు అవయవదానంపై ముందుగానే చర్చించుకోవాలని, స్వచ్ఛందంగా దానానికి అంగీకారం తెలియజేయాలని కోరారు.

పీఐబీ హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ మాట్లాడుతూ.. దేశంలో అవయవ మార్పిడికి ఉన్న డిమాండ్, అందుబాటులో ఉన్న అవయవాల మధ్య గణనీయమైన వ్యత్యాసం ఉందన్నారు. పెసర పంటల లాంటివి సులభంగా తీసుకోవచ్చని, అంతేకాక చౌడు నెలల్లో రేగు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలు కూడా వేసుకునేందుకు అవకాశం ఉందని, ఈ దిశగా రైతులు ఆలోచించి ఆరుతడి పంటలు ,ఉద్యాన పంటలు వేసుకునేలా చూడాల్సిందిగా ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,వ్యవసాయ సహాయ సంచాలకులు విజయేందర్ రెడ్డి, సన్నీ రాజ్, గిరిరాజు ,ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు ఉన్నారు.ఎన్‌వోటీటీవో, ఎస్‌వోటీటీవోలు అవయవదానం, మార్పిడి ప్రక్రియలో కీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు. మీడియా కార్యశాలల ద్వారా ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి వాస్తవాలను చేరవేస్తున్నామని చెప్పారు.కార్యశాలలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని అవయవదానానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రజల్లో అవయవదానంపై అవగాహన పెంచేందుకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశం పిలుపునిచ్చింది.

## స్కాలర్‌షిప్ బకాయిల కోసం విద్యార్థుల ఆందోళన.




**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13:** పెండింగ్‌లో ఉన్న రూ.10,814 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ.. బకాయిలు విడుదల చేయకపోతే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను రోడ్లపై తిరగనివ్వబోమని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి.



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13:** పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయడంతో పాటు ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌యూటీఎఫ్ చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో 29 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల తహసీల్దార్‌కు అందజేశారు. యూఎస్‌పీసీ నాలుగు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఏషమళ్ల నాగయ్య మాట్లాడుతూ రెండేళ్లుగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పీఆర్‌సీ ప్రకటించాలని, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మండల కోశాధికారి తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సతీష్ గడగోజు, జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు బడుగు అరుణ, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు నర్ర సరళ, ఉపాధ్యక్షులు ఎం. జానకి, రామలింగయ్య, చంద్రశేఖర్, సాధిక్, రామ్మోహన్, మాజీ అధ్యక్షులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి మట్టికుండ నైవేద్యమే ప్రీతికరం-కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిలివేరు శ్రీనివాస్



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13:** అమ్మవారికి మట్టికుండలోనే నైవేద్యం సమర్పించడం ఎంతో ప్రీతికరమని కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిలివేరు శ్రీనివాస్ అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా కుమ్మరుల తొలి బోనం జాతర కార్యక్రమాన్ని గ్రామ అధ్యక్షుడు వట్టిపల్లి జంగయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి సిలివేరు శ్రీనివాస్-ధనలక్ష్మి దంపతులు, మండల ప్రధాన కార్యదర్శి పోలేపల్లి ముత్తయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. శ్రావణమాస బోనాల మహోత్సవాల్లో ప్రతి ఒక్కరూ మట్టికుండలనే వినియోగించాలని కోరారు. బంగారు, వెండి పాత్రల్లో నైవేద్యం సమర్పించడం సరికాదని, మట్టికుండల వినియోగం వల్ల ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకూ తోడ్పడుతుందని తెలిపారు. గ్రామంలో తొలిబోనం జాతరను పెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు రాధారపు భగవంత్, ప్రధాన కార్యదర్శి వట్టిపల్లి భాస్కర్, కుల పెద్దలు ఇస్తారి, సుక్కయ్య, మల్లేష్, శ్రీనివాస్, వెంకటయ్య, లింగస్వామి, సురేష్, సోమయ్య, ధనంజయ్, విజయ్, మల్కాపురం గ్రామానికి చెందిన మల్లేష్, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం..

## నిందితుడికి 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష.

### రూ.7 వేల జరిమానా.. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం. నల్గొండ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు కీలక తీర్పు.



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13:** మైనర్ బాలికను అపహరించి అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడికి నల్గొండ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. నిందితుడిపై రూ.7 వేల జరిమానా విధించడంతో పాటు బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం అందజేయాలని కోర్టు ఆదేశించింది. ఈ విషయాన్ని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు.2020లో మిర్యాలగూడ ×× టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనపై క్రైమ్ నంబర్ 97/2020, రాజ చీశీ.198/2020గా కేసు నమోదైంది. భ్రాజ సెక్షన్లు 448, 366, 376(2)(ఱ),్రూజుూ చట్టంలోని సెక్షన్లు 3, 4 కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన మహమ్మద్ జాఖీర్ బాబా (20) ఈ కేసులో నిందితుడిగా ఉన్నాడు. పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి ఆధారాలను సేకరించి న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ సమర్పించిన ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని భ్రాజ సెక్షన్ 366,్రూజుూ చట్టంలోని సెక్షన్లు 3, 4 కింద దోషిగా నిర్ధారించింది.అపహరణకు ఐదేళ్లు.. అత్యాచారానికి 20 ఏళ్లు

భ్రాజ సెక్షన్ 366 కింద నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే అదనంగా మూడు నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించాలని ఆదేశించింది.

్రూజుూ చట్టంలోని సెక్షన్లు 3, 4 కింద 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే అదనంగా ఆరు నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించాలని తీర్పు వెలువరించింది్రూజుూ చట్టంలోని సెక్షన్ 42 ప్రకారం వర్తించే శిక్షల్లో అధికమైన శిక్షను అమలు చేయాల్సి ఉండటంతో అత్యాచారం నేరానికి్రూజుూ చట్టం కింద విధించిన శిక్ష అమలవుతుంది. అన్ని శిక్షలు ఏకకాలంలో అమలు కానున్నందున నిందితుడు మొత్తం 25 ఏళ్ల కఠిన కారాగార శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. అలాగే మొత్తం రూ.7 వేల జరిమానా చెల్లించాలి. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం అందజేయాలని కోర్టు ఆదేశించింది.దర్యాప్తు, ప్రాసిక్యూషన్ బృందానికి ఎస్పీ అభినందనలుకేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అప్పటి మిర్యాలగూడ-×× (టౌన్) పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ డి. శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌తో పాటు, కోర్టులో సమర్థవంతంగా వాదించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్‌ను ఎస్పీ అభినందించారు.అలాగే జె. సోమనర్సయ్య, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డీసీఆర్‌బీ సీఐ శ్రీనునాయక్, సీడీఓ బుర్రి అఖిల్, డి. రాగ్యానాయక్, లైజన్ అధికారులు పి. నరేందర్, ఎన్. మల్లికార్జున్ తదితరులను జిల్లా ఎస్పీ శరత్చంద్రపవార్అభినందించారు.మహిళలు, బాలికలపై నేరాలకు కఠిన చర్యలుమహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడే వ్యక్తుల విషయంలో నల్గొండ జిల్లా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. నేరస్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా దర్యాప్తు, ప్రాసిక్యూషన్ ప్రక్రియలను సమర్థవంతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## వరి వేసుకోకండి నష్టపోకండి రైతులకు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి





**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13:** ఈ ఖరీఫ్ సీజన్ సమయం ముగిసినందున జిల్లాలోని రైతులు ఎట్టి పరిస్థితులలో వరి వేయవద్దని,వరి వేస్తే నష్టపోవాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఐఏఎస్ అన్నారు. వ్యవసాయ అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో ప్రతి రైతు పొలం వద్దకు వెళ్లి రైతులు వరి వేయకుండా అవగాహన కల్పించాలన్నారు.వరి పంట వేసేందుకు పెట్టే పెట్టుబడి, నీటి లభ్యత, వర్షాలు, భూగర్భ జలాలు, కూలీల పెట్టుబడి అన్నింటిని రైతులకు వివరించి చెప్పి వరి పంట జోలికి వెళ్లకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలనిఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా,తిప్పర్తి మండల కేంద్రం శివారులో వరి సాగుకు భూములు సిద్ధం చేసుకుంటున్న రైతులు మోహన్, పరశురాం, ఖాదర్ తదితరులతో మాట్లాడారు. వరి పంటకు సాగునీటి అవకాశాలే లేవని, అలాంటప్పుడు వరి ఎందుకు వేస్తున్నారని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. బలవంతంగా వరి సాగు చేస్తే నష్ట పోవలసి వస్తుందని రైతులతో చెప్పారు. ఆరతడి పంటలు వేసుకుంటే నష్టం లేకుండా,ఆదాయం వస్తుందని తెలియజేస్తూ ఆరుతడి పంటలపై అవగాహన కల్పించారు.ఎల్ నినో ప్రభావం వల్ల ఈ సంవత్సరం వర్షాలు కురిసే అవకాశం లేదని, వచ్చే ఖరీఫ్ సీజన్ వరకు వర్షాలు కురిసే అవకాశం లేనందున ప్రస్తుతం వరి వేసుకునేందుకు పరిస్థితులు అనుకూలంగా లేవని, అంతేకాక ప్రాజెక్టుల నుండి కూడా సాగునీరు వచ్చే అవకాశం లేదని,శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుండి కూడా సాగునీరు రాదని, వర్షం లేకపోవడం, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో నీరు తగ్గిపోయిందని తెలిపారు.తిప్పర్తి మండల కేంద్రం శివారులో చౌడు భూముల్లో రైతులు వరి పంటకు సిద్ధం చేయడాన్ని గమనించిన కలెక్టర్ చౌడు భూముల్లో మినుములు, పెసర వంటి పంటలు వేసుకోవాలని, మినుము, పెసర పంటలకు పెట్టుబడి తక్కువని, ఎకరాకు 8000 చొప్పున ఆదాయం వస్తుందని, అదే వరి పంటకు పెట్టుబడి ఎక్కువని, పొరపాటున నీళ్లు లేక, వర్షం రాక పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతు అప్పుల పాలు కావాల్సి వస్తుందని అన్నారు. చవుడు భూములలో జిప్సం వేసుకున్నట్లయితే మినుము, పెసర పంటల లాంటివి సులభంగా తీసుకోవచ్చని, అంతేకాక చౌడు నెలల్లో రేగు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలు కూడా వేసుకునేందుకు అవకాశం ఉందని, ఈ దిశగా రైతులు ఆలోచించి ఆరుతడి పంటలు ,ఉద్యాన పంటలు వేసుకునేలా చూడాల్సిందిగా ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,వ్యవసాయ సహాయ సంచాలకులు విజయేందర్ రెడ్డి, సన్నీ రాజ్, గిరిరాజు ,ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు ఉన్నారు.

## వజ్ర రైస్ మిల్లుపై ఆరోపణలు అవాస్తవం

### మీడియాతో మాట్లాడిన మిల్లు యజమాని వట్టె జానయ్య యాదవ్



**క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13:** వజ్ర రైస్ మిల్లుపై ఇటీవల వచ్చిన ఆరోపణలపై మిల్లు యజమాని వట్టె జానయ్య యాదవ్ స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ తన మిల్లుకు సంబంధించి ప్రచారంలో ఉన్న ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. మిల్లుకు సంబంధించిన వ్యవహారాలపై పూర్తి వివరాలు పరిశీలించిన తర్వాతే వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. తనపై, తన మిల్లుపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే మిల్లులో కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు మిల్లు వ్యవహారాలను పరిశీలించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వెల్లడించాలని కోరారు. రైస్ మిల్లింగ్, ధాన్యం నిల్వలు, ప్రభుత్వానికి సంబంధించిన బియ్యం తదితర అంశాలపై ఎలాంటి సందేహాలు ఉన్నా అధికారుల సమక్షంలో పూర్తి వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని జానయ్య యాదవ్ తెలిపారు. తప్పుడు ప్రచారంతో మిల్లు ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు.ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలివజ్ర రైస్ మిల్లుపై వచ్చిన ఆరోపణలపై సంబంధిత శాఖల అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని ఆయన కోరారు. విచారణ అనంతరం నిజానిజాలు వెలుగులోకి వస్తాయని, అప్పటివరకు ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.ప్రజలకు వాస్తవ సమాచారం అందించడంలో మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఏదైనా అంశంపై అనుమానాలు ఉంటే తమను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు ఉన్నారు.వట్టె జానయ్య యాదవ్ పేర్కొన్నారు.

## మల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ శరత్ చంద్ర పవార్ తనిఖీ.. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి.



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13:మల్లేపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన.. కేసుల దర్యాప్తు తీరు, పెండింగ్ కేసులు, క్రైమ్ రికార్డులు, స్టేషన్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి, బాధితులకు న్యాయంజరిగేలాసమర్థవంతంగా స్పందించాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని ఎస్పీ తెలిపారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, వాటి వినియోగాన్ని మరింత పెంచాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి క్రమపద్ధతిలో నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, మర్యాదపూర్వకంగా వ్యవహరించి పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించేలా పనిచేయాలని సూచించారు.అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ.. వారి విధులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమన్వయంతో పనిచేస్తూ మల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

## ఇంద్రానగర్ వాసులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మహమ్మద్ రఫీక్



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13: రామంతపూర్ డివిజన్ ఇంద్రానగర్‌లో ఎన్నో ఏళ్లుగా వంగిపోయి ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాల సమస్యను స్థానికులు రామంతపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రఫీక్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన సమస్యను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు విద్యుత్ అధికారులతో చర్చించారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అధికారులు వెంటనే రెండు నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. దీంతో ఇంద్రానగర్ వాసులు ఊపిరి పీల్చుకున్నారు."మాటలు కాదు.. చేతల్లో చూపించే నాయకత్వం" అంటూ స్థానికులు మహమ్మద్ రఫీక్‌ను అభినందించారు. ప్రజల సమస్యను తన సమస్యగా భావించి పరిష్కారం చూపించినందుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూస సత్తయ్య, ఆదినారాయణ గౌడ్, అంగాల సందీప్, జిమ్ గంగపుత్ర సింగరేణి నిధులను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. బంగారు గనిలాంటి సింగరేణిని చీకట్లోకి నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసి కేంద్రం పూర్తి స్థాయిలో జోక్యం చేసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తోందని పాయల్ శంకర్ పేర్కొన్నారు.భాస్కర్, వెంకటేష్, పూస మల్లికార్జున్, పూస బాలరాజ్, ఎం.డి. షకీల్, యువజన కాంగ్రెస్ నాయకులు స్వామి, బబ్లు గౌడ్, మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జ్ఞాన కేంద్రం పనులు వెంటనే చేపట్టాలి



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13:సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిలిచిపోయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జ్ఞాన కేంద్రం భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది తల్లమల్ల హస్సన్ కోరారు. గురువారం సూర్యాపేట కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ రివ్యూ సమావేశానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హస్సన్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను వెంటనే విడుదల చేసి పనులు చేపట్టాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ల అమలులో రోస్టర్ పాయింట్లను సవరించాలని, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బోలెద్దు వినయ్, రాష్ట్ర నాయకులు సల్వాది మల్లయ్య, జిల్లా నాయకులు దాసరి దేవయ్య, గాజుల నరసయ్య, కాశమల్ల వెంకట నరసయ్య తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రిలో ఘనంగా బోనాల పండుగ



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13: జిల్లా కేంద్రంలోని 12వ వార్డు పిల్లలమర్రిలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మీ, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి 12వ వార్డు కౌన్సిలర్ నాగరాజు తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నామహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బొల్లారంలో వెల్లువెత్తిన దేశభక్తి.. ఇళ్లకు తిరిగి 500 జాతీయ జెండాలు పంచిన బీజేపీ నాయకులు



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13: మన మువ్వన్నెల జెండా ప్రతి ఇంటిపై సగర్వంగా ఎగరాలన్న దేశ ప్రధానమంత్రి పిలుపును స్ఫూర్తిగా తీసుకుని బొల్లారం 272 డివిజన్‌లో హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం డివిజన్‌లోని ప్రతి వీధిలోనూ ప్రతి ఇంటింటికీ తిరిగి జెండాలను పంపిణీ చేసారు. "మన జెండా.. మన గర్వం" అని చాటుతూ దేశం కోసం ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజల్లో దేశభక్తిని నింపేందుకు 500 జాతీయ జెండాలను ఉచితంగా అందజేశారు.ఈ ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు చేసిన 'భారత్ మాతా కీ జై' నినాదాలతో బొల్లారం వీధులన్నీ దేశభక్తితో మార్మోగాయి. ఉచితంగా జెండాలు అందుకున్న స్థానిక ప్రజలు ఎంతో గర్వంగా, సంతోషంగా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ గొప్ప దేశభక్తి కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ శ్రీ యశ్వంత్, జనరల్ సెక్రెటరీ అఖిల్ , మరియు ప్రముఖ నాయకులు కిషోర్, సురేందర్ లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## శివనేనిగూడెం వాసి రుద్రవరం సునీల్‌కు డాక్టరేట్



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13: నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామానికి చెందిన రుద్రవరం సునీల్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ పొందారు. సోషల్ వర్క్ విభాగంలో ప్రొఫెసర్ ఎస్.ఎఫ్. చంద్రశేఖర్ సూపర్‌వైజర్‌గా, ప్రొఫెసర్ చింత గణేష్ జాయింట్ సూపర్‌వైజర్‌గా వ్యవహరించారు. నల్గొండ జిల్లాలో షెడ్యూల్డ్ కులాలపై ఇందిరా క్రాంతి పథం ప్రభావంపై పరిశోధన చేసినందుకు ఈ డాక్టరేట్ లభించింది. డాక్టరేట్‌ను తన తల్లిదండ్రులు చంద్రయ్య, యాదమ్మలకు అంకితం చేస్తున్నట్లు సునీల్ తెలిపారు. చిన్నతనంలో శివనేనిగూడెం నుంచి చిట్యాల ప్రభుత్వ పాఠశాలకు రోజూ సుమారు 6 కిలోమీటర్లు నడిచి వెళ్లేవాడినని గుర్తుచేశారు. విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొంటూనే చదువును కొనసాగించానని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించే వరకు వెనుకడుగు వేయవద్దని విద్యార్థులకు సూచించారు. సునీల్‌ను ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు అభినందించారు.

## విద్యార్థులకు షూల పంపిణీ.. దాతృత్వం చాటుకున్న బోరం ప్రకాశ్‌రెడ్డి



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13: నేటి చిన్నారులే రేపటి భావి భారత పౌరులని, క్రమశిక్షణతో కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మందోల్లగూడెం మాజీ ఉపసర్పంచ్, బీఆర్‌ఎస్ నాయకులు బోరం ప్రకాశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని తూర్పుగూడెం ప్రాథమిక పాఠశాలలో 25 మంది, మందోల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఆయన సొంత ఖర్చులతో షూలను ఉచితంగా అందజేశారు. ?ఈ సందర్భంగా ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.?కార్యక్రమంలో తూర్పుగూడెం ప్రాథమిక పాఠశాల ఏఏపీసీ చైర్మన్ పిట్టల సంతోష్, 7వ వార్డు సభ్యుడు మానే రవికుమార్, 8వ వార్డు సభ్యుడు గుండు శ్రీశైలం, తూర్పుగూడెం ప్రధానోపాధ్యాయులు ఎస్. పరమేష్, ఉపాధ్యాయురాలు జి. వరలక్ష్మి, మందోల్లగూడెం ప్రధానోపాధ్యాయురాలు ఎన్. సంధ్య, గ్రామానికి చెందిన యువకులు గుండు ప్రశాంత్, నిలిగొండ రఘు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ



క్రైం కౌంటర్ న్యూస్ ఆగష్టు 13: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ తెలిపారు. గురువారం ధర్మోజిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏపీఎం యాదయ్యతో కలిసి ఆయన ఉచిత ఏకరూప (యూనిఫాం) దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫారాలు ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించేందుకు సైతం ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పకీరు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు సామిడి సంధ్య, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, గునుగంటి వెంకటేశం, జంగం వెంకటమ్మ, సిసి మామిళ్ళ నర్సింహ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గూడురు సునీత, వివోఏ సంతోష, మౌనిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## సిల్క్‌స్మిత నాకు ఇప్పటికీ ప్రత్యేకమే.

ప్రముఖ దర్శకుడు కృష్ణవంశీ తన కెరీర్, దివంగత నటి సిల్క్ స్మితతో తన అనుబంధం, చిత్ర పరిశ్రమలో తన ప్రత్యేకమైన పని విధానం గురించి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. కృష్ణవంశీ తన కెరీర్ ప్రారంభంలో సిల్క్ స్మిత గారి నుంచి తన మొదటి రెమ్యునరేషన్‌గా రూ.500 అందుకున్న విషయాన్ని గుర్తుచేసుకున్నారు. అది ఆయనకు ఎంతో ప్రత్యేకమని, ఆమె మంచితనానికి నిదర్శనమని చెప్పారు. గులాబి సినిమా డైరెక్టర్ అయిన తర్వాత, అన్నపూర్ణ స్టూడియోస్ వద్ద సిల్క్ స్మితతో అనుకోకుండా తన భేటీని వివరించారు. స్మిత కారులో వచ్చి ఆగి, గ్లాస్ దించి, “ఏంటి అలా చూస్తున్నావ్ రా ఇటు? నన్ను గుర్తుపట్టలేదా నువ్వు?” అని అడిగిన తీరు ఆయనకు ఎంతో ఆశ్చర్యం కలిగించింది. అప్పుడు ఆమె తన సినిమాను మెచ్చుకుంటూ అభినందించారని తెలిపారు. సిల్క్ స్మిత చాలా దయాగుణం ఉన్న మనిషి అని, ఆమె డ్రైవర్లను, మేకప్ మ్యాన్‌లను, అలాగే జూనియర్ ఆర్టిస్టులను చూసుకునే విధానం అద్భుతమని కృష్ణవంశీ కొనియాడారు. ఆమె ముక్కుసూటిగా, ఓపెన్‌గా ఉండే వ్యక్తి అని, ఇతరులు తన గురించి ఏమనుకుంటారో అనే విషయాలను పెద్దగా పట్టించుకునేది కాదని ఆయన గుర్తు చేసుకున్నారు.దర్శకుడిగా కృష్ణవంశీ పని విధానం ఎప్పుడూ భిన్నంగా ఉంటుంది. రామ్ గోపాల్ వర్మ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరేటప్పుడు, శివనాగేశ్వరరావు గారి దగ్గర ఏడు సినిమాలు చేశానని అబద్ధం చెప్పినట్లు ఆయన ఒప్పుకున్నారు. అయితే, వర్మ పని పట్ల నిబద్ధతను మాత్రమే చూస్తారని, అబద్ధాలను పట్టించుకోరని ఆయన చెప్పారు. సెట్లో “గుడ్ మార్నింగ్” చెప్పడం పట్ల ఆయనకున్న అభ్యంతరాన్ని వెల్లడించారు. ఒక డైరెక్టర్ రాత్రి నుంచి మరుసటి రోజు సీన్‌పై తీవ్రమైన ఏకాగ్రతతో ఉంటాడని, ఉదయం సెట్‌కు వెళ్లినప్పుడు వందల మంది “గుడ్ మార్నింగ్” చెబితే ఆ ఏకాగ్రత దెబ్బతింటుందని ఆయన వివరించారు. అందుకే ఎవరికీ “గుడ్ మార్నింగ్” చెప్పొద్దని, వెళ్లేటప్పుడు నవ్వుతూ బై చెప్పాలని తన అసిస్టెంట్ డైరెక్టర్లకు చెబుతానని అన్నారు.కృష్ణవంశీ అసిస్టెంట్ డైరెక్టర్లకు ప్రత్యేకమైన స్వేచ్ఛ ఏమీ ఉండదని, సెట్లో అందరూ సమానమేనని స్పష్టం చేశారు. అయితే, పని పట్ల కమిట్‌మెంట్ లేకపోతే మాత్రం మందలిస్తానని చెప్పారు. దర్శకుడికి ఒక కమాండ్ ఉండాలంటే, ముందుగా అతనికి పూర్తి నిబద్ధత ఉండాలని ఆయన నమ్ముతారు. కొత్త అసిస్టెంట్ డైరెక్టర్లను ఎంపిక చేసేటప్పుడు వారికి ఇష్టమైన సినిమా ఏంటి, అది ఎందుకు నచ్చింది, అందులో ఏ అంశాలను చూశారో అడిగి వారి సినిమా అవగాహనను పరీక్షిస్తానని తెలిపారు. గ్యాంగ్ లీడర్, దూకుడు, పోకిరి, బాహుబలి వంటి కమర్షియల్ సినిమాల గురించి వారి అభిప్రాయాలు తెలుసుకోవడం ద్వారా, వారు సినిమాను ఎలా చూస్తున్నారో అర్థమవుతుందని వివరించారు.



## పరగడుపున ‘ఈ నీరు’ తాగితే శరీరమంతా ఏసీలా చల్లబడుతుంది!

ఖరీదైన ఎనర్జీ డ్రింక్స్, జ్యూస్‌లతో పనిలేకుండా కేవలం రూ. 10 బడ్జెట్‌తోనే మీ ఆరోగ్యాన్ని కాపాడుకునే సూపర్ సమ్మర్ హ్యాక్ ఇది. సోంపులో ఉండే చలవ చేసే గుణాలు, ఎండుద్రాక్షలో ఉండే ఐరన్, పొటాషియం వంటి పోషకాలు శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడతాయి. మరి ఈ హెల్తీ డ్రింక్‌ను ఎలా తయారు చేసుకోవాలి? ఎవరెవరు దీనిని తాగకూడదో ఇప్పుడు వివరంగా చూద్దాం... శరీరం చల్లబడి ఎసిడిటీ మాయం వేసవిలో కడుపునొప్పి, గుండెల్లో మంట, ఎసిడిటీ సర్వసాధారణం. సోంపు గింజలలోని సహజసిద్ధమైన చల్లదనం కడుపులోని అధిక ఆమ్లాన్ని తగ్గిస్తుంది. ఎండుద్రాక్ష శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ఈ రెండింటి కలయిక వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్లు వేగంగా తగ్గుముఖం పడతాయి.

2. మలబద్ధకం నివారణ.. రక్తం శుద్ధి ఎండుద్రాక్షలో పీచుపదార్థం, సోంపులో జీర్ణ ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ప్రేగుల కదలికలను సులువుగా మార్చి ఉదయమే కడుపు సాఫీగా అయ్యేలా చేస్తాయి. అంతేకాకుండా, ఇది రక్తంలోని మలినాలను తొలగించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. దీనివల్ల ముఖంపై మొటిమలు, మచ్చలు తగ్గి చర్మం సహజంగా మెరుస్తుంది.

3. డీహైడ్రేషన్ నుండి రక్షణ వేసవిలో విపరీతంగా చెమట పట్టడం వల్ల శరీరం నుండి నీటితో పాటు సోడియం, పొటాషియం వంటి లవణాలు కోల్పోతాము. ఎండుద్రాక్షలో పొటాషియం, ఐరన్ మరియు సోంపులో మెగ్నీషియం ఉండటం వల్ల ఈ నీరు శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను పునరుద్ధరిస్తుంది. దీనివల్ల ఎండదెబ్బ తగలకుండా ఉండి.. అలసట, తలనొప్పి, కాలు నొప్పులు రావు.

4. బరువు తగ్గడానికి సహాయపడుతుంది సోంపు గింజలు మీ శరీర జీవక్రియను పెంచుతాయి. ఇది కడుపు నిండిన అనుభూతిని ఇవ్వడం వల్ల పదేపదే జంక్ ఫుడ్ తినాలనే కోరిక తగ్గుతుంది. ఉదయాన్నే పరగడుపున ఈ నీటిని తాగి, ఒక 30 నిమిషాలు వాకింగ్ చేస్తే నెలలో సులభంగా 2 కిలోల వరకు బరువు తగ్గొచ్చు.

తయారు చేసుకునే విధానం

ఒక గ్లాసు ప్యూర్ వాటర్‌లో 10 నుండి 15 నల్ల ఎండుద్రాక్షలను, ఒక టేబుల్ స్పూన్ సోంపు గింజలను వేసి రాత్రంతా నానబెట్టండి.

ఉదయాన్నే నిద్రలేవగానే ఆ నీటిని వడకట్టి పరగడుపున తాగాలి.

నానిన ఎండుద్రాక్షలను, సోంపును పారేయకుండా నమిలి తినేయడం వల్ల పూర్తి



ఫైబర్ శరీరానికి అందుతుంది.

గమనిక: ఈ నీటిని ఫ్రిజ్‌లో పెట్టకూడదు, తాజాగా ఉన్నప్పుడే తాగాలి. ఇందులో ఉప్పు లేదా అదనపు చక్కెర కలపకూడదు.

ఎవరు తాగకూడదు? డయాబెటిస్ ఉన్నవారు: రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు దీనిని తాగే ముందు వైద్యులను సంప్రదించాలి. ఎందుకంటే ఎండుద్రాక్షలో సహజ సిద్ధమైన గ్లూకోజ్ ఉంటుంది.

విరేచనాలు ఉంటే: మీకు ఇప్పటికే మోషన్స్ లేదా విరేచనాలు అవుతుంటే.. రెండు రోజుల పాటు ఈ నీటిని తాగడం ఆపేయాలి. రోజుకు ఒక గ్లాసు మాత్రమే తాగాలి, అంతకంటే ఎక్కువ తాగితే కడుపు ఉబ్బరానికి దారితీయవచ్చు.

మార్కెట్లో దొరికే కెమికల్ ఎనర్జీ డ్రింక్స్‌కు బదులుగా, కేవలం పది రూపాయల వంటింటి వస్తువులతో ఈ వేసవిలో మూడు నెలల పాటు ‘కిస్మిస్-సోంపు నీరు’ తాగడం అలవాటు చేసుకోండి. ఇది మీ కడుపును చల్లగా ఉంచడమే కాకుండా పూర్తి ఆరోగ్యాన్ని మీ చేతుల్లో పెడుతుంది.

గమనిక: ఈ కథనంలోని అంశాలు అంతర్జాలంలో అందుబాటులో ఉన్న సమాచారం, ఆయుర్వేద నిపుణుల సలహాల ఆధారంగా కేవలం మీ అవగాహన కోసం అందించబడ్డాయి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుని సంప్రదించడం శ్రేయస్కరం.

## ఎండుద్రాక్ష, పాలు, కేవలం నెలరోజులు ఇలా తినండి.



ఎండుద్రాక్షను నీటిలోనే కాకుండా, రాత్రంతా పాలలో నానబెట్టి ఉదయాన్నే తీసుకోవడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. పాలు, ఎండుద్రాక్షల కలయిక వల్ల శరీరానికి కాల్షియం, ప్రోటీన్, ఐరన్, ఫైబర్ పుష్కలంగా అందుతాయి. ఇది ఎముకలను బలోపేతం చేసి మహిళల్లో బోలు ఎముకల వ్యాధిని నివారిస్తుంది. అలాగే, రక్తహీనత, మలబద్ధకం, అధిక రక్తపోటు వంటి సమస్యలను నియంత్రించడంలో సహాయపడుతుంది. పూర్తి ప్రయోజనాలేంటో ఇప్పుడు చూద్దాం..ఎముకల బలానికి అమృతం:

పాలు, ఎండుద్రాక్ష రెండింటిలోనూ కాల్షియం, ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఎముకలు బలహీనంగా ఉన్నవారు లేదా కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఒక నెల పాటు పాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఇది మహిళల్లో వచ్చే బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని సమర్థవంతంగా నివారిస్తుంది.

రక్తహీనత, రక్తపోటుకు చెక్:

ఎండుద్రాక్షలో ఐరన్, పొటాషియం కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. రాత్రంతా పాలలో నానబెట్టడం వల్ల ఇందులోని పోషకాలను శరీరం త్వరగా గ్రహిస్తుంది. కేవలం నెల రోజుల పాటు దీనిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో రక్తం పెరిగి రక్తహీనత తగ్గుతుంది. అలాగే, ఇందులోని పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది:

ఎండుద్రాక్షలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. పాలలో నానబెట్టడం వల్ల ఇవి మరింత మృదువుగా మారి, పేగులకు అంటుకోకుండా మలబద్ధకం సమస్యను దూరం చేస్తాయి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో వీటిని తినడం వల్ల పొట్టలోని మంచి బ్యాక్టీరియా (+బ్ ధ్ముష్వితీఋ) మెరుగై, జీర్ణక్రియ రేటు పెరుగుతుంది.

గుండె ఆరోగ్యం, అందమైన చర్మం:

ఎండుద్రాక్షలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే, ఇందులోని ముఖ్యమైన నూనెలు చర్మం పొడిబారడం, మొటిమలు, హైపర్ పిగ్మెంటెషన్ వంటి చర్మ సమస్యలను నయం చేసి ముఖాన్ని కాంతివంతంగా మారుస్తాయి. అధిక ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఈ మిశ్రమం ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉంచుతుంది. ఫలితంగా బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది బాగా పనిచేస్తుంది. కేవలం ఒక నెల పాటు ఈ నియమాన్ని పాటిస్తే మీ ఆరోగ్యంలో ఊహించని మార్పులను గమనించవచ్చు.

## ఈ కూరగాయ తింటే ఏడాదంతా ఆ పవర్.. మిస్ చేయకండి!

వర్షాకాలంలో మాత్రమే లభించే ఆకాకరకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే అత్యంత పోషక విలువలు గల కూరగాయ. సాధారణ కాకరకాయలా చేదుగా ఉండని ఈ ఆకాకరకాయలో విటమిన్లు, ప్రోటీన్లు, ఫైబర్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వర్షాకాలంలో వ్యాపించే ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు నుండి ఇది రక్షణనిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో అద్భుతంగా పనిచేసే ఆకాకరకాయ డయాబెటిస్ బాధితులకు ఎంతో శ్రేయస్కరం. తక్కువ క్యాలరీలు, ఎక్కువ పీచు పదార్థం ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి, జీర్ణక్రియను మెరుగుపరచుకోవడానికి ఇది చక్కటి ఆహారం.రోగనిరోధక శక్తి పెంపు: వర్షాకాలంలో వాతావరణ మార్పుల వల్ల జలుబు, దగ్గు, జ్వరం, రకరకాల ఇన్ఫెక్షన్లు వ్యాపిస్తుంటాయి. ఆకాకరకాయలో ఉండే ఫ్లేవనాయిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ జ శరీర రోగనిరోధక శక్తిని పెంచి, వ్యాధుల బారిన పడకుండా రక్షిస్తాయి.

రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ: డయాబెటిస్ తో బాధపడేవారికి ఆకాకరకాయ ఒక దివ్యౌషధంలా పనిచేస్తుంది. ఇందులో ఉండే ప్రత్యేకమైన వృక్ష రసాయనాలు శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను మెరుగుపరిచి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హఠాత్తుగా పెరగకుండా నియంత్రిస్తాయి.బరువు తగ్గడానికి ఉత్తమ ఆహారం: ఆకాకరకాయలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కానీ పీచు పదార్థం, నీటి శాతం ఎక్కువగా ఉంటాయి. దీనిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కడుపు త్వరగా నిండిన భావన కలిగి, ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఫలితంగా బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది: ఇందులోని అధిక ఫైబర్ జీర్ణవ్యవస్థ పనితీరును వేగవంతం చేస్తుంది. కడుపు ఉబ్బరం, మలబద్ధకం, జీర్ణకోశ సమస్యలతో బాధపడేవారు ఆకాకరకాయను తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది.

గుండె, చర్మ ఆరోగ్యం: ఆకాకరకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటును సమతుల్యం చేసి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అలాగే ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ బారిన పడకుండా కాపాడి, ముడతలు తగ్గించి చర్మానికి సహజ సిద్ధమైన కాంతిని ఇస్తాయి. వర్షాకాలంలో మాత్రమే లభించే ఈ అరుదైన, ఔషధ గుణాలున్న ఆకాకరకాయను మీ రోజువారీ ఆహారంలో చేర్చుకుని పరిపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోండి! కాకరకాయ అనగానే చాలా మందికి ముందుగా గుర్తొచ్చేది చేదు. దాని రుచి కారణంగానే పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా చాలా మంది దీనిని తినడానికి



ఏమాత్రం ఇష్టపడరు. కానీ ఆరోగ్య నిపుణులు, వైద్యుల దృష్టిలో మాత్రం కాకరకాయను ఒక సర్వరోగ నివారిణి. మధుమేహాన్ని(ణఋుఎవ్వం) అదుపులో ఉంచడం నుండి జీర్ణక్రియను మెరుగుపరచడం వరకు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కాకరకాయ ఒక అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుంది.చాలా మంది గృహిణులు వంటగదిలో కాకరకాయను ముక్కలుగా కోసేటప్పుడు, దానిలోని గింజలను పనికిరాని చెత్తగా భావించి డస్ట్‌బిన్‌లో పారేస్తుంటారు. గింజలు తినడం ఆరోగ్యానికి మంచిది కాదని కొందరు అంటుంటే, మరికొందరు అవి కడుపునొప్పికి కారణమవుతాయని భయపడుతుంటారు. అయితే ఇందులో ఏది నిజం? మనం కాకరకాయ గింజలను తినవచ్చా? నిపుణులు ఈ విషయంపై ఏమంటున్నారో ఇక్కడ వివరంగా తెలుసుకుందాం. ఏ గింజలు తినాలి? ఏవి తినకూడదు? మనం గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే.. కాకరకాయ గింజలన్నీ ఒకేలా ఉండవు. మనం ఎంచుకునే కాకరకాయ రకం, దాని పక్వత (పండిన విధానం) బట్టి గింజల ప్రభావం ఉంటుంది. కాకరకాయ తాజాగా, లేతగా (పచ్చగా) ఉన్నప్పుడు దాని లోపల ఉండే గింజలు తెల్లగా మెత్తగా ఉంటాయి. ఇలాంటి లేత గింజలను కూరలో లేదా పులుసులో కాకరకాయ బాగా పండిపోయి, లోపలి గింజలు ఎర్రగా మారి, గట్టిపడినట్లయితే వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ తినకూడదు. ఈ గట్టి గింజలు త్వరగా జీర్ణం కావు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.